స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామకృష్ణయ్యగారు జీవప్రదాత : నెల్లూరు శ్రీరాములుగారు

సంపాదకీయ

సంపుటి : 78 సంచిక 25 22-6-2007 శుక్రవారం 16 పేజీలు వెల ప్రతి : రూ. 5/-





610 జీవో అమలులో ప్రభుత్వం తప్ప చేస్తున్నా చూస్తూ వూరుకోవడం సిగ్గు చేటు....

ఆంధ్రా ప్రాంత నేతలకు నోరు పడిపోయిందా?

కొరివితో తల గోక్కున్నాడు ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి. ఆ మంట తన తలకొక్కదానికే కాక, మొత్తం రాష్ట్రానికే వ్యాపింపచేస్తున్నాడు. అత్యంత సున్నితము, సంక్లిష్టము అయిన 610 జీవో అమలుపై ఆలోచన లేని ప్రకట నలు చేసి, హామీలు గుప్పించి ప్రాం తాల మధ్య వైషమ్యాల నెగడును ఎగ దోశాడాయన. ఏదైనా తేలికగా తీసుకో వడం ఆయనకొక అలవాటై పోయింది. దీని విషయంలో కూడా అదే పోకడకు పోవడం ఇప్పుడు కొంపకు నిప్పంటి స్తున్నది.

610 జీవో ఇప్పుడే కాదు, ఎప్ప టికీ అమలు సాధ్యమయ్యే పనికాదు. దాని, ముందు వెనుక ముప్పయ్ ఐదేళ్ల చరిత్ర వుంది. జై ఆంధ్ర ఉద్యమం ఒక ప్రక్క, తెలంగాణ వేర్పాటు వాదం మరొక ప్రక్క హింసాయుత రూపం ధరించడంతో; అప్పటికి ఏదో ఒక ఉపాయంతో శాంతి నెలకొల్పడానికి ఆరు సూత్రాల పథకం ప్రకటించింది ఇందిరమ్మ. అందులో ఒక సూత్రం ప్రకారం, తెలంగాణ ప్రాంతంలో పని చేసే ఇతర జోన్‌ల ఉద్యోగులు వారి వారి స్వస్థలాలకు వెళ్లిపోవాలి. ఆ ఖాళీ లను కేవలం తెలంగాణ ప్రాంతీయు లతో భర్తీ చేయాలి. ఆ దినాలలో ఉద్యోగం అంటే ప్రభుత్వ సర్వీస్ మాత్రమే. ప్రయివేటు రంగంలో ఎటువంటి అవకాశాలూ లేవు. ఉన్నా వాటికి విలువ, గౌరవం లేదు. లక్షలాది మంది నిరుద్యోగులు ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్‌ల ముందు క్యూ కట్టి, ఏళ్లతర బడి ఉద్యోగాల కోసం ఆశగా ఎదురు చూసే దినాలవి. ఉద్యోగాలు రాలేదన్న నిరాశతో నక్సలైట్లలో కలిసిపోయిన వారెందరో చెప్పలేము. వాటికి అంత విలువ కాబట్టి, తమకు చెందవలసిన ఉద్యోగాలలో ఆంధ్ర ప్రాంతీయులు చేరి పోయి, తమకు అన్యాయం చేశారని తెలంగాణ ప్రజానీకం అలిగి ఆగం చేసింది. వారిని శాంత పరచడానికి ఇందిరాగాంధీ ఆ హామీ ఇచ్చింది. అయితే ఆ తర్వాత ముఖ్యమంత్రులైన వారెవరూ దాన్ని పట్టించుకోలేదు. పైగా ఆ తర్వాత కూడా హైదరాబాద్ నగ రంలోని వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో తెలంగాణేతర ప్రాంతీయులను పెద్ద సంఖ్యలో చేర్చుకున్నారు. బదలీల మీద

సిఎంనే 610 జిఓ అమలుపై ఆలోచన లేని ప్రకటన చేసి ప్రాంతాల మధ్య నెగడు ఎగదోయడం దారుణం.

అంతే స్థాయిలో రప్పించారు. 1985లో ఈ విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు, తెలంగాణవాదులను సంతృప్తి పరచడా నికి ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 610 జీవో జారీ చేశారు. మూడు నెలల్లో ఉద్యోగుల తరలింపు జరుపుతామని హామీ ఇచ్చారు. అది పూర్తిగా రాజ కీయపరమైన హామీ మాత్రమే. ఆ తర్వాత 1989 వరకు ఆయనే ముఖ్య మంత్రి. కానీ, దాని విషయం ఆయన పట్టించుకోలేదు. అప్పటి నుంచి, ఈనాటి వరకు ఎందరో ముఖ్యమం త్రులు రాజ్యం చేశారు. వారందరికీ ఈ సమస్య ఎదురైంది. కానీ రాజకీయ చతురతతో దాన్ని చాకచక్యంగా వెనక్కు నెడుతూ వచ్చారు. ఇప్పుడది పూర్తిగా రాజకీయ నినాదంగా మాత్రమే మిగిలి పోయింది. తెలంగాణ వేర్పాటువా దులను రెచ్చగొట్టాలనుకునే వారు మాత్రమే దీని గురించి మాట్లాడుతారు.

అందుకు కారణం అప్పటికి ఇప్పటికీ సామాజిక, ఆర్థిక పరిస్థితు లలో వచ్చిన మార్పు. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగానికి చిన్నపాటి విలువ లేదు. ఐఎఎస్, ఐపిఎస్ చదివినవారు కూడా ప్రభుత్వ సర్వీస్‌లకు రాజీనామా చేసి కార్పొరేట్ కంపెనీలలో చేరిపోతున్నారు. పదవ తరగతి ఫెయిల్ అయిన వాడికి కూడా హైదరాబాద్ నగరంలో బసి

తరువ 14వ పేజీలో

ముందే కూస్తున్న కోయిల

రెండేళ్ల ముందుగానే శాసనసభ ఎన్నికల వేడి రగిలిస్తున్నాడు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి. ఆయనలో ఆ తొందర ఎందుకు కల్గుతున్నదో తెలియదు. ముందు చూపు అనుకుంటున్నాడేమో. మంత్రివర్గ సమావేశాలలో, ఎమ్మెల్యేలు తనను కల్సినప్పుడు, అధికారిక నిర్ణయాలలో, అంతరంగిక సంభాషణలలో కూడా ఎన్నికల నేపథ్యంతోనే మాట్లాడుతున్నారాయన. హైదరాబాద్ శివార్లలో నడిపిస్తున్న కార్యకర్తల శిక్షణా శిబిరం దీనికి పరాకాష్ఠ. మొత్తం 294 నియోజకవర్గాలలో నుంచి, ఆరేసి మంది చురుకైన కార్యకర్తల చొప్పున హైదరాబాద్‌కు రప్పించి, వారికి ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు తెన్నులపై శిక్షణ ఇస్తున్నారు. మంత్రులందరూ తమ తమ శాఖలలో అమలు చేసే అభివృద్ధి కార్యక్రమాలను వివ రించి చెప్తున్నారు. ఈ కార్యకర్తలు ఇవన్నీ విని, తమ తమ వూళ్లకు వెళ్లి, అక్కడి కార్యకర్తలకు తాము విన్నవన్నీ చెప్పాలట. జిల్లా స్థాయిలోని వారు మండలాలలో,

తరువ 14వ పేజీలో

ఐఎఎస్ అధికారికి 75లక్షల జీతం

ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు తమ ఉద్యోగాలు వదలి కార్పొరేట్ కంపెనీ లలో చేరి పోవడం ఇటీవల కాలంలో ఒక ఆనవాయితీగా మారింది. అయితే ఇంత కాలం తమ సర్వీసులకు రాజీనామా చేసి వెళ్లిపోయేవారు. చంద్రబాబు హయాంలో సిఎం పేషీ నిర్వాహకుడిగా ప్రసిద్ధికెక్కిన మన జిల్లా మాజీ కలెక్టర్ సాంబశివరావు కూడా ఆ కోవలోనే ఐఎఎస్‌కు రాజీనామా చేసి, చంద్రబాబుకే చెందిన హెరిటేజ్ కంపెనీ సిఇఓగా ఉద్యోగం చేస్తున్నారు. అయితే ఇటీవల ప్రధాన మంత్రి మన్‌మోహన్‌సింగ్ ఎందవల్లనో ఐఎఎస్ అధికారులకు ఒక వెసలుబాటు కల్పించారు. సర్వీస్‌కు రాజీనామా చేయకుండానే, ఐదేళ్లపాటు సెలవు పెట్టి కార్పొరేట్ కంపెనీలలో పని చేసే వసతి కల్పించారు. అప్పటి నుంచి ప్రైవేట్ కంపెనీలకు తరలి వెళ్లడానికి అధికారులు పోటీలు పడుతున్నారు. మన రాష్ట్రం నుంచి మొట్టమొదటగా సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్

తరువ 14వ పేజీలో





70 ఏళ్లక్రితం ఈ వారం

పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి గారి నిర్యాణం

కవీరు పాత్ర యందు అసమాన కీర్తి సంపాదించిన పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి గారు నిన్న మధ్యాహ్నం ఒంటి గంటకు అల్లూరులో స్వగృహమున దివంగతులైరి.

ఐచ్చి విమర్శనలు

రాళ్లతో రువ్విన వాడ్ని పూలతో పూజిస్తారా? అందరూ గాంధీ మహాత్ములు. ఏసుక్రీస్తులైతేనే తప్ప! అపకారం చేసిన వారికి ఉపకారం ఎట్లా చేస్తారు చెప్పండి మరి? దొడ్ల వారి నలభైవేల

25-6-1937

పేజీలు: 8 వెల: 0-1-0

రూపాయల దస్తావేజు బెజవాడ రామిరెడ్డి గారు ట్రాన్స్‌ఫర్ చేసుకొన్నాడని పత్రికల్లో ప్రకటన వేయించుకొంటే బెజవాడ రామిరెడ్డి గారి పాటిమట్టి బండ్లు ముందు రోజు అక్రమంగా దొడ్ల సంస్థానం వారు మళ్లగొడితే మరురోజు ప్రోనోటు ట్రాన్స్‌ఫర్ అయ్యిందని కూడా ఎందుకు ప్రకటింప చేసి వుండ కూడదు? సంస్థానం వారు ప్రతి నిమిషం చేసే అక్రమ అన్యాయ అసభ్య ప్రవర్తనల్లో ఇది ఏపాటి? ప్రకటించే వారుంటే దినానికి బోలెడు!

పులుల పెళ్లి

డెబ్రూఘర్‌లో ఒక ఆడపులికి, ఒక మగ పెద్దపులికి 150 పౌనులు ఖర్చు పెట్టి వివాహం చేశారు. ఆడపులి 'ప్రీతిని' పాషా ఎస్టేట్‌కు చెందింది. ఆ ఎస్టేటు వారే మగపులిని కూడా కొనిరి.

జర్మనీలో నాయకుల పేర్లను శిశువులకు పెట్టుకోరు

జర్మనీలో నాయకులు హిట్లర్, బోరింగో, గోబెల్స్ మొదలగు వారి పేర్లను ఎవరికీ పెట్టకూడదని జర్మనీ ప్రభుత్వం వారు ఒక ఉత్తర్వు గావించారు.

జల జగడాలొద్దు!

ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి నిర్వహిస్తున్న జల యజ్ఞం వల్ల రాష్ట్రంలోని మీడు భూములకు జల కళ వస్తుందో లేదో తెలియదు కానీ, దానివల్ల పుడుతున్న జల జగడాలు మాత్రం ప్రజల మధ్య ప్రాంతాల వారీ ద్వేషాలు పెంచుతున్నాయి. తెలంగాణ, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలు మూడింటిలోను ప్రజలలో వలురకాల అనుమానాలు, అపార్థాలు ఏర్పడుతుండడం విచిత్రం. ముఖ్యమంత్రి మీద ఇటు స్వపక్షం, అటు ప్రతిపక్షం కూడా ఉమ్మడిగా చేస్తున్న ప్రధాన ఆరోపణ – రాయలసీమ పట్ల, అందులోను కడప జిల్లా పట్ల పక్షపాతం చూపుతున్నాడని. కృష్ణానది నీళ్లు మొత్తం కడప జిల్లాకు తరలించుక పోవడం కోసం ఒక పథకం ప్రకారం కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నాడని విమర్శకుల గగ్గోలు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం అపరిమితంగా పెంచడం; ఆలస్యం అయితే దానికి ఎవరో ఒకరు అడ్డం వేస్తారనే భయంతో రాత్రిపూట దీపాల వెలుతురులో కూడా నిర్మాణం కొనసాగించడం; కృష్ణా నీళ్ల మీద హక్కు వున్న వారు గోల పెట్టకుండా, అంత మేరా గోదావరి నీటిని తరలించడం ఈ కుట్రకు రుజువులుగా చూపుతున్నారు. ఆ విమర్శలో ఎంతో కొంత నిజం వున్నదని ఎవరైనా అంగీకరించి తీరాలి. తాను పుట్టిన కడప జిల్లాలో వీలైనంత మేర నీటి పారుదల సౌకర్యం కల్పించి, ఆ జిల్లా ప్రజల మనసులలో శాశ్వతంగా నిలిచి పోవాలన్నది వైఎస్ ఆశ. ఇపుడు నాయకులందరి ఆలోచనలూ ఆ కోవలోనే వుండడం చూస్తూనే వున్నాము. కేంద్రంలో మంత్రులుగా వుండే వారు కూడా తమ రాష్ట్రానికి, తమ జిల్లాకు, తమ నియోజక వర్గాలకు పరిమితమై పని చేస్తున్నప్పుడు, రాజశేఖరరెడ్డికి అటువంటి ఆశ కల్గడంలో వింతేమీ లేదు. అయితే ఒక జిల్లాకు మేలు చేయడానికి, మొత్తం రాష్ట్రానికి నష్టం కల్గించే నిర్ణయాలు తీసుకోవడం మాత్రం విచారించవలసిన విషయం.

పోతిరెడ్డిపాడు వల్ల నల్గొండ, మహబూబ్‌నగర్, కృష్ణా, గుంటూరు, ఒంగోలు జిల్లాలలో విస్తరించి వున్న కృష్ణా డెల్టాకు శాశ్వతంగా నష్టం జరుగుతున్నదన్నది వాస్తవం. వరద రాని సంవత్సరంలో కూడా, శ్రీశైలం రిజర్వాయర్‌లోకి వచ్చి చేరే కొంచం నీటిని పోతిరెడ్డిపాడు మీదుగా తరలించుక వెళ్లడం ఖాయం. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం కూడా దాన్ని నిలువరించలేని స్థాయిలో ఆ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం జరుగుతున్నది. ఈ జిల్లా వాసులు తన పైన, కాంగ్రెస్ పార్టీ పైన ద్వేషం పెంచుకోకుండా కాపాడుకోవడానికి దుమ్ముగూడెం ప్రాజెక్టు తలపెడుతున్నాడు ముఖ్యమంత్రి. పోలవరం కూడా ఆ జాగ్రత్తలో ఒక భాగమే. అయితే ఇవి రెండూ అంత సులభంగా ఆచరణ సాధ్యమయ్యే ప్రాజెక్టులు కావు. పోలవరం ప్రాజెక్టుకు ఇటు న్యాయ స్థానాలలో, అటు చత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాలలో అడ్డంకులున్నాయి. వాటిని అధిగమించి, దాని నిర్మాణం చేపట్టడం మరొక దశాబ్దానికి కూడా వీలయ్యేట్లు కన్పించడం లేదు. ఈలోగా కృష్ణా నీళ్లు మాత్రం కృష్ణా డెల్టాకు రాకుండా తరలి వెళ్లిపోతాయి. నూట యాభై ఏళ్ల చరిత్ర వున్న ఆ డెల్టా గ్రామాలలో ఇక ముందు కరువు రక్కసి శాశ్వతంగా మకాం వేయబోతున్నది. దుమ్ముగూడెం పట్ల తెలంగాణ రాజకీయవాదులలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్నది. ఇప్పటికే తెలంగాణలో చేపట్టిన ఎల్లంపల్లి, ఇచ్చంపల్లి, చేవెళ్ల – ప్రాణహిత వంటి ప్రాజెక్టులను ప్రభుత్వం కాగితాలకు పరిమితం చేస్తున్నదని; రాయలసీమ ప్రాజెక్టులో చూపే శ్రద్ధ వీటి పట్ల చూపక పోవడమే కాక, కావాలని కాలయాపన చేస్తున్నదని తెలంగాణవాసులు ఆరోపిస్తున్నారు. ప్రాజెక్టుల పురోగతి చూస్తే వారి ఆవేదనలో నిజమున్న మాట చెప్పకనే అర్థమై పోతున్నది. కోస్తా జిల్లావాసుల చిరకాల స్వప్నమైన పులిచింతల విషయంలోను ఇదే కాలయాపన జరుగుతున్నదని మరొక విమర్శ వుంది. విచిత్రంగా ఇరిగేషన్ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం ఇదే విమర్శ చేస్తున్నారు. నేరం కాంట్రాక్టర్ మీదకు నెట్టి, తప్పించుకోవడానికి చూస్తున్నారు. పుండు మీద కారం చల్లినట్లుగా, తెలంగాణ ప్రాంతంలో చేపడుతున్న ప్రాజెక్టుల క్రింద ఏర్పడే ఆయకట్టులో బిందు సేద్యం మాత్రమే చేసుకోవాలని ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన 34 నంబరు జీవో, తెలంగాణ జిల్లాలను దావానలం వలె దహించి వేస్తున్నది. అసలే ఎత్తిపోతల పథకాలివి. వాటికి వేలాది మెగావాట్ల కరెంటు కావాలి. అది ఎక్కడ నుంచి తెస్తారో, దాని ఖర్చు ప్రభుత్వం ఎట్లా భరిస్తుందో స్పష్టత లేదు. వీటికయ్యే కరెంటు ఖర్చు మొత్తాన్ని రైతుల నుంచే నీటి పన్నుగా వసూలు చేయబోతారన్న భయం ఒకటి వుంది. దీనికి అదనంగా బిందు సేద్యం కోసం రైతులు సైతం శక్తివంతమైన మోటార్లు పెట్టుకుని తమ భూములు సాగు చేసుకోవాలి. అంత కరెంటు ఖర్చు రైతులు భరించలేరు. ఆ సేద్యం గిట్టుబాటు కాదు. ఆంధ్ర, రాయలసీమ ప్రాజెక్టులలో కాలువ నీటి పారుదల ద్వారా రైతులు పంటలు పండించుకొంటుంటే, తెలంగాణవాసులను మాత్రం బిందు సేద్యం చేసుకోమనడం ఎక్కడి న్యాయం. ఏ కారణం వల్ల ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకున్నా, తెలంగాణ ప్రజల మనసులను బాధ పెడుతున్నది. జలయజ్ఞం వల్ల రేగుతున్న ఈ జల జగడాలను, ప్రాంతీయ విద్వేషాలను నివారించకుంటే జలయజ్ఞం చేపట్టీ ప్రయోజనం వుండదు. రాష్ట్రం అశాంతిమయమౌతుంది. కాంగ్రెస్ పార్టీ కూడా తీవ్రంగా నష్టపోవడం ఖాయం.

50 ఏళ్లక్రితం ఈ వారం

సోమశిల పరిశీలనకు కేంద్రమంత్రి హోతి

సోమశిల, కావలి, కనుపూరు కాల్వల పరిశీలనకు కేంద్ర ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి జై సుఖలాల్ హోతి గారు 27తేది ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నారు. వారు 27తేది భోజనానంతరం బయలుదేరి సోమశిలకు పోయి రాత్రి నెల్లూరుకు వచ్చి, 28 ఉదయం కనుపూరు చెరువు చూచి ఎక్స్‌ప్రెస్‌లో మద్రాస్ పోదురు.

క్షయాసుపత్రికి వసతి గృహము

21-6-1957

పేజీలు: 12 వెల: 13పైసలు

నెల్లూరు క్షయాసుపత్రికి బయట గ్రామాల నుంచి వచ్చే రోగులకు, ఆసుపత్రిలో తావు దొరకు వరకు, బస జేసేందుకు రెండు వసతి గృహములను రూ.3500ల వ్యయంతో కట్టించి యిచ్చుటకు ముందుకు వచ్చినందుకు ఇంగువ కృష్ణయ్య గారినభినందిస్తున్నాము. ఈ నెల 6తేది ఉ.8.30 గంటలకు భవన దాత కృష్ణయ్య గారే శంకుస్థాపన జేశారు.

కాటన్ మార్కెట్ జూదంపై పోలీసు దాడులు

ఈ నెల 3, 4, 5 తేదుల్లో నెల్లూరు టౌన్ పోలీస్ శాఖ కాటన్ జూద గృహాలపై దాడిచేసి, 32 కాటన్ జూదం కేసులను, రూ.200/-లను పట్టుకొన్నారు. వారణాసి సుందర రామయ్య (ట్రిపిస్టు), కమతం నారాయణరెడ్డి, యం.ఏ.ఖుద్దూస్, చిన్నయ్య అండ్ మల్లయ్య కంపెనీ గృహాలపై పోలీసు దాడి జేసిందట.

కాటన్ మార్కెట్ జూద నివారణ కార్యక్రమంలో శ్రద్ధ వహిస్తున్నందుకు, డిఎస్‌పి, డివైఎస్‌పి, సర్కిల్ రంగారావు గారలను, సబ్ యిన్‌స్పెక్టరులను అభినందిస్తున్నాము.

కపట మత బోధకుడు!

మత బోధకుడు పాల్, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని విమర్శించిన తీరు ఆక్షేపణీయంగా వుంది. పాల్ అనాథలు, వృద్ధులకు సేవ చేస్తున్నట్లు రికార్డు సృష్టించి విదేశాల నుంచి కోట్లాది రూపాయల విరాళాలు దిగమింగుతున్నాడు. తాను విలాస జీవితం గడుపుతున్నాడు. పాల్ వంటి కపట బోధకులు ప్రార్థనలు చేస్తే రోగాలు నయమవుతాయా? ఒకపుడు క్రైస్తవ మిషనరీలు ప్రపంచంలో మూలమూలకు వెళ్లి సేవే పరమావధిగా దీనులను ఆదుకొనేవి. నెల్లూరు అమెరికన్ హాస్పిటల్, సెంట్ జోసఫ్ హాస్పిటల్ ఆ కోవలోనివే. మతానికి మచ్చ తెచ్చే పాల్ వంటి బోధకులను క్రైస్తవం నుంచి బహిష్కరించాలి.

నెల్లూరు వై.వి.రామానుజస్వామి

బాధ్యతా రహిత శృంగారం వద్దు!

ఎయిడ్స్ వ్యాక్సిన్ త్వరగా వచ్చే అవకాశం లేదని ఆ అంశంలో నిష్ణాతులైన సైంటిస్టులే చెబుతున్నారు. కాబట్టి ఎయిడ్స్ వ్యాధిని అదుపు చేయను బాధ్యతారహిత శృంగారాన్ని అరికట్టడం అత్యంత ప్రధానం. అది కేవలం చట్టాల ద్వారా సాధ్యం కాదని అందరికీ తెలుసు. సెక్స్ ఎడ్యుకేషన్ ద్వారా శృంగారాంశాల పట్ల అవగాహనను పెంపొందిస్తూ బాధ్యతారహిత శృంగారం యొక్క అనర్థాలనూ, బాధ్యతాయుత శృంగారం యొక్కప్రయోజనాలనూ ప్రతి ఒక్కరూ గ్రహించేటట్లు చేయడంతో పాటు సెక్స్ ఎడ్యుకేషన్‌ను ప్రోత్సహించడం ముఖ్యం.

నెల్లూరు డా॥ఇ.రాజగోపాలరెడ్డి

సరైన నిర్ణయం!

భారతదేశం వివిధ రంగాల్లో ఇతర దేశాలకు మార్గదర్శకత్వం నెరపుతున్నది. సర్వమత సమానత్వం ఆధారంగా దేశంలో అత్యున్నత పదవులైన రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవులను పలు మతాల వారు అధిష్ఠించారు. అయితే ఇంతకాలం రాష్ట్రపతి కుర్చీలో ఒక మహిళ కూర్చొనే అవకాశం రాలేదు. ఆ మచ్చను చెరిపేయను కాంగ్రెస్, వామ పక్షాలు కలిసి ఈ పదవికి ప్రతిభా పాటిల్‌ను ఎంపిక చేయడం ముదావహం. ఆమె అన్ని విధాలుగా ఈ పదవికి తగిన వ్యక్తి. రాష్ట్రపతి పదవికి ప్రతిభా పాటిల్ ఎన్నిక దేశంలోని మహిళలందరినీ గౌరవించినట్లే. ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకొంటే హుందాగా వుంటుంది.

నెల్లూరు బి.పట్టాభిరామయ్య

తలవంచని కవి శేషేంద్ర

యుగకవి శేషేంద్ర నెల్లూరీయుడు కావడం మనమందరం గర్వపడాల్సిన విషయం. శేషేంద్ర తలవంచి, వంగి సలాములు చేసి పద్మం గడువు కొని, బిరుదాలు, సన్మానాల కోసం కాకావట్టి మనస్తత్వం లేని మహామనిషి. అందుకే ఆయనకు ప్రజాభినందనలు తప్ప ప్రభుత్వ అవార్డులు లేవు. శేషేంద్ర నిర్భీతిపరుడు. మునిసిపల్ కమిషనర్‌గా పుష్పగుచ్ఛం ఒకచోట ఓ రాజా లాంటి భూస్వామి పురపాలక సంఘానికి చెల్లించవలసిన పన్నులు చెల్లించలేదని, నోటీసును ఖాతరు చేయలేదని తెలుసుకొని ఆ రాజాగారిని పట్టణ పొలిమేరలలో ఆపివేసి పన్ను చెల్లించాక అనుమతించిన ధీరుడు. సుదూర తీరాలకు తరలివెళ్లిన శేషేంద్ర స్మృతికి నివాళులర్పిస్తూ వ్యాసం ప్రచురించిన 'జమీన్ రైతు'కు ధన్యవాదాలు.

కావలి కె.సుజాత

జనవాణి

కోవూరీయులు ఏం పాపం చేశారు?

నెల్లూరు, కోవూరు, ప్రక్క ప్రక్కనే వున్నా కోవూరీయులు నెల్లూరుకు రాను అష్టకష్టాలు పడాల్సి వస్తుంది. వెంకటేశ్వరపురం వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిలు ఎప్పటికి పూర్తవుతాయో ఆ దేవుడికెరుక? పెన్నా వారధి కూడా ట్రాఫిక్‌ను తట్టుకోలేక బద్దలయ్యింది. కాని అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ విషయమై నోరు మెదపడం లేదు. దీనికితోడు వేళాపాళా లేకుండా విధిస్తున్న విద్యుత్ కోతకు కోవూరు జనం అల్లాడిపోతున్నారు. సరైన రోడ్డు సౌకర్యం, అనధికార విద్యుత్ కోత వల్ల అధికార పార్టీ అంటే జనం ఈసడించుకొంటున్నారు. ఇది గ్రహించి నాయకులు సమస్యలు పరిష్కరిస్తే మంచిది.

కోవూరు పిచ్చిక వెంకయ్య

నెల్లూరు వుచ్చట్లు

బంద్ విజయవంతం

నెల్లూరులో తమ పార్టీ కార్యకర్తలపై పోలీసులు పశువుల్లా మారి చేసిన లాఠీచార్జి, బనాయించిన అక్రమ కేసులను నిరసిస్తూ 20తేది సిపిఎం చేసిన నగర బంద్ విజయవంతమయ్యింది. వ్యాపారులు స్వచ్ఛందంగానే షాపులు మూసేశారు. ఆర్టీసి బస్సులు తిరగలేదు. ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు మూతబడ్డాయి. సిటీ బస్సులు, ఆటోలు మధ్యాహ్నం రెండు గంటల తర్వాత తిరిగాయి. అయ్యప్పగుడి, వేదాయపాళెం, ఆర్టీసి, మద్రాస్ బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్, గాంధీబొమ్మ కూడళ్లలో వాహనాలు తిరగకుండా సిపిఎం కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు. సిపిఎం చేసిన బంద్‌కు మద్దతుగా రమేష్‌రెడ్డి, వైటి నాయుడు, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, నూనె మల్లికార్జునయాదవ్ నేతృత్వంలో తెలుగుదేశం కార్యకర్తలు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ నాయకులు బంద్‌లో తమ అనుచరులతో వుత్సాహంగా పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టిపి భానురాజు, మిరియం వెంకటేశ్వర్లు, జనార్దన్ నగరంలో బంద్‌ను పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగరంలోని ప్రధాన కూడళ్లలో పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. వాహనాలు నిలిచిపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు నెల్లూరు నగరానికి రాను ఇబ్బందులు పడ్డారు.

నారాయణపై రాధయ్య ధ్వజం

నెల్లూరు కేంద్రస్థానంగా పనిచేసే నారాయణ విద్యాసంస్థలపై నామినేటెడ్ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య ధ్వజమెత్తారు. ఈ సంస్థ నిర్వహించే ప్రతి కోర్సుకు వివరీతంగా డబ్బులు గుంజుతున్నారని, పనిచేసే ఉద్యోగులకు కనీస వేతనాలు, పిఎఫ్ చట్టం ప్రకారం చెల్లింపులు గాని అమలు చేయడం లేదన్నారు. విద్యార్థులు, ఉద్యోగస్తులను కొల్లగొట్టి సంపాదించిన డబ్బుతో కోట్లు కూడబెట్టి తన ఆస్తులను పెంచుకోవడం తప్ప ఎలాంటి మానవ విలువలు పాటించని నారాయణ విద్యాసంస్థల మీద అన్ని కోణాలలో సరైన విచారణ జరిపించాలన్నారు. అధికారులు నారాయణ పలుకుబడికి భయపడి తనిఖీలు చేయడం లేదని, ఇకనైనా స్పందించకపోతే తాను తగిన రీతిలో వుద్యమిస్తానన్నారు. నారాయణపై రాధయ్యకు ఎందుకు కోపమొచ్చిందో? అడిగి చెబుతాం!

కనుపూరు కాల్వ పనులకు 57 కోట్లు!

కనుపూరు కాల్వ ఆధునీకరణకు సవరించిన అంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం 57 కోట్లు మంజూరు చేసిందని పాంచాలమంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఈ పనులు తక్షణం చేపట్టను టెండర్లు పిలుస్తారన్నారు.

ఎస్టీడి బూత్‌లో అగ్ని ప్రమాదం

నెల్లూరు ఫత్తేఖాన్‌పేట సెంటర్‌లోని ఎస్టీడి బూత్‌లో 20తేది మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఉన్నట్టుండి షాపులో నుంచి మంటలు రావడంతో చుట్టుపక్కల వాళ్లు భయభ్రాంతులయ్యారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించింది. దీనిమూలంగా ఎస్టీడి బూత్‌లోని కరెంటు, టెలిఫోన్లు, వాటి వైర్లు దగ్ధమయ్యాయి.

నెల్లూరు పోలీసుల్లో నీచులెక్కువయ్యారు!

బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన పోలీసు శాఖలో బాధ్యతారాహిత్యంగా పనిచేసేవాళ్లు ఎక్కువయ్యారు. దీనిమూలంగా ఆ శాఖ పరువు పోవడమే కాకుండా పోలీసులు అవినీతి అమేధ్యం తినమరిగి తప్పుడు పనులన్నీ చేస్తున్నారు. సింగిల్ నెంబర్లాట, వ్యభిచార గృహాల నిర్వాహకులకు అండగా నిలవడంతోపాటు సివిల్ పంచాయతీల్లో బిజీగా వుంటున్నారు. రౌడీషీటర్లు, పెకిపాకెటీర్లతో ఎప్పుడో కుమ్మక్కైన పోలీసులు తాజాగా దొంగలతో చేతులు కలపడమే కాకుండా తామే స్వంతంగా దొంగతనాలు చేస్తున్నారంటే ఎంత నీచులుగా తయారయ్యారో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదనుకొంటాం.

గతవారం మూలాపేటలోని డిఎస్పీ నజీర్ ఇంట్లో వంద సవర్ల దొంగతనానికి పాల్పడింది ఆయన దగ్గర పనిచేసే కానిస్టేబుల్ గులాం అని తేలడంతో పోలీస్ శాఖలో కాస్తోకూస్తో నిజాయితీగా పనిచేసేవారు ముక్కున వేలేసుకోక తప్పలేదు. దొంగతనం విషయమై గులాంను విచారించిన వన్‌టౌన్ క్రైం ఎస్ఐ వెంకటేశ్వర్లుపై అతను దాడికి దిగాడంటే నెల్లూరు పోలీసులు ఏ స్థాయికి ఎదిగారో అర్థం చేసుకోవచ్చు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో రౌడీ మేళా నిర్వహించి రౌడీలను పబ్లిక్‌గా బండబూతులు తిట్టిన ఎస్పీ లక్ష్మీరెడ్డి నెల్లూరు పోలీసుల్లో మానసిక పరివర్తన తీసుకొచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తే బాగుంటుందేమో!

అమెరికాకు డాక్టర్ సత్యనారాయణమూర్తి!

నెల్లూరులో మంచి హస్తవాసిగల షుగర్ డాక్టర్‌గా పేరుగాంచిన డాక్టర్ సత్యనారాయణమూర్తికి అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ సదస్సుకు ఆహ్వానమందింది. ఈ సదస్సు చికాగోలో ఈ నెల 22 నుంచి 26తేది వరకు జరుగుతుంది. ఈ సదస్సుకు డాక్టర్ సత్యనారాయణమూర్తి హాజరవుతున్నందున నెల్లూరులోని తన పేషంట్లకు 27తేది వరకు అందుబాటులో వుండరు.

కొండారెడ్డికి డాక్టరేట్

నెల్లూరులోని వేణుగోపాలస్వామి కాలేజీలో కామర్స్ లెక్చరర్ కొండారెడ్డికి ఎస్వీ యూనివర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. వాణిజ్య శాస్త్రంలో ఆయన సమర్పించిన పరిశోధనాత్మక వ్యాసం మోటివేషన్ అండ్ లీడర్: ఏ స్టడీ ఆఫ్ ఎల్ఐసి అండ్ కమర్షియల్ బ్యాంక్ బ్రాంచెస్ ఇన్ నెల్లూరు డిస్ట్రిక్ట్‌కు గాను డాక్టరేట్ ఇచ్చారు. పరిశీలిత అర్థిక విధానాల నేపథ్యంలో ప్రభుత్వ రంగ స్థలంలోని వుద్యోగస్థుల మధ్య పోటీతత్వం, ప్రేరణ, వాయకత్వం వాటి ప్రభావం అవశ్యకతను గూర్చి ఈ పరిశోధనలో సోదాహరణంగా వివరించారు. ఎస్వీ యూనివర్శిటీ కామర్స్ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్ కందమూరి శేషయ్య, కొండారెడ్డికి పరిశోధనలో గైడ్‌గా వ్యవహరించారు.

స్యూరాజ్యలక్ష్మి హాల్‌లో కొత్త పట్టుచీరలు

పెళ్లి పట్టు చీరలకు పేరుగాంచిన నెల్లూరు చిన్నబజారులోని స్యూరాజ్యలక్ష్మి హాల్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మార్కెట్ ధరలకన్నా 40 శాతం తగ్గింపు ధరలతో విక్రయిస్తున్నారు. తమ వద్ద పట్టు చీరలు వేయి నుంచి 30వేల రూపాయల వరకు దొరుకుతాయని, కాటన్ చీరలు, స్కూల్ యూనిఫామ్‌లపై కూడా ప్రత్యేక డిస్కౌంట్‌లో ఇస్తున్నట్లు షోరూం అధినేత బి.వి.రమణయ్య చెప్పారు.

పాఠ్యపుస్తకాల కోసం ధర్నా

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ అవసరమైన పాఠ్యపుస్తకాలను అందజేయాలని డిమాండ్ చేస్తూ 18తేది డిఇవో కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ సంఘాలు సంయుక్తంగా ధర్నా నిర్వహించాయి. ఈ ధర్నాను వుద్దేశించి యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.బాబురెడ్డి, పరంధామయ్యలు మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులకు ఇరవై ఐదు లక్షల పుస్తకాలు అవసరమైతే ఇప్పటి వరకు కేవలం 17 లక్షల పుస్తకాలు మాత్రమే వచ్చాయి. వచ్చిన పుస్తకాలు ఉమ్మడిగిన్నట్లు పంపిణీ చేశారు. పుస్తకాల పంపిణీలో లోటుపాట్లను పరిష్కరించి ఒక్క ఎత్తున పుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసాద్, పెండలనరసయ్య కూడా పాల్గొన్నారు.

క్యాన్సర్ ఆస్పత్రికి విరాళం

నెల్లూరులోని రెడ్‌క్రాస్ వేతృత్వంలో నడిచే క్యాన్సర్ ఆస్పత్రికి అల్లూరీయురాలు పొణకా కొసల్యమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమార్తె తిక్కవరపు మహాలక్ష్మమ్మ లక్షా 30వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. గతంలో మహాలక్ష్మమ్మ ఆమె తండ్రి పొణకా అల్లాయిరెడ్డి జ్ఞాపకార్థం లక్షా 30వేలు ఇచ్చినట్లు రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి డాక్టర్ ఎ.వి.సుబ్బారావు చెప్పారు.


శాస్త్రీయ సంగీత కచేరి

నెల్లూరులోని త్యాగరాజ సాంస్కృతిక సభ యాజమాన్యాన 24తేది టౌన్ హాల్‌లో శాస్త్రీయ సంగీత కచేరి జరుగుతుంది. కంచి కామకోటి పీఠం ఆస్థాన విద్వాంసులు టివి రాంప్రసాద్ ఈ సందర్భంగా గాత్ర కచేరి చేస్తారు. వయోలిన్‌తో వి.వి.శ్రీనివాసరావు, మృదంగంపై తిరుచూరు సి.నరేంద్రన్ సహకరిస్తారు. సంగీతాభిమానులంతా ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయమంటున్నారు త్యాగరాజ సాంస్కృతిక సభ వ్యవస్థాపకులు ఎ.లక్ష్మీపసన్న

బంగారం స్పెషల్ ఆఫర్
916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై
సవరకు రూ.400 తగ్గింపు
గ్రాముకు రూ.50 తగ్గింపు
గోల్డ్ ప్యాలెస్
మండపాలవీధి, నెల్లూరు.
ఫోన్: 2331133, 2327611
ఈ అవకాశం 24 నేల నుండి 30వ తేది వరకు మాత్రమే

TIN No.28733647273
Century
అమ్మ ఆక్షన్‌సేల్ వారి అనుబంధ సంస్థ
అమ్మ ఫర్నిచర్స్
రాఘవ సినీ కాంప్లెక్స్ రోడ్, నెల్లూరు.
ఫోన్: 2325855, సెల్:98494 95615
A House of life style Furniture.
Imported ఫర్నీచర్స్ & A to Z
గృహోపకరణ వస్తువులు అమ్మబడును.
ఫైనాన్స్ సదుపాయం కలదు.
All Credit Cards accepted

స్కూల్స్ మరియు కాలేజిల
యూనిఫాం
మిల్లు ధరలపై 10% డిస్కౌంటు
వివిధ్ జంక్షన్
కావూవీధి, నెల్లూరు. ఫోన్: 2309199



అమృతమూర్తికి అశ్రునివాళి

నిరంతర కృషీవలుడు, ఆప్యాయత, ప్రేమానురాగాలకు ప్రతిరూపమై,
మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసుకొనిన మా ఇంటి ఇలవేల్పు

కే॥శే॥ వంగల్లు వెంకురెడ్డి గారు

తేది 9.6.2007న స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: **వంగల్లు కృష్ణవేణమ్మ**

కుమార్తె - అల్లుడు
దేవిరెడ్డి లలితమ్మ — **లేట్ దేవిరెడ్డి రామిరెడ్డి**
రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్

మనుమలు: **దేవిరెడ్డి నిరంజన్‌రెడ్డి - సునీల**
దేవిరెడ్డి పంకజ్‌రెడ్డి - సరిత

మనుమరాలు
కోటు భవాని - కోటు శరత్‌కుమార్

మునిమనుమలు
నయనిక, హర్షిత, రిత్విక్, నైరుత్, శర్మిత

కే॥శే॥వంగల్లు వెంకురెడ్డి గారు
జననం: 10.2.1924 మరణం: 9.6.2007

పోటీలు పడుతున్నారు. ఖాళీ స్థలాలలో తాము గుడిసెలు వేసినంత మాత్రానా, ఆ స్థలాలు దక్కవన్న నిజం వీరికి బాగా తెలుసు. కానీ ఏదో తెలియని కసి, ఏదో చెప్పలేని కష్టం కన్పిస్తున్నది స్థలాలు ఆక్రమిస్తున్న వారి కళ్లలో. రాష్ట్రంలో ప్రతినిత్యం విన్పిస్తున్న, కన్పిస్తున్న రాజకీయవాదుల దోపిడీ,

దంగా భావించారాయన. దానితో మంత్రి రామనారాయణరెడ్డి కలెక్టర్, ఎస్పీలను పిలిపించి కమ్యూనిస్టులతో మీకేమి ములాజా, వెంటనే వారు వేసిన గుడిసెలు పీకి పారెయ్యండి అని హుకుం జారీ చేశారట. దానితో పోలీసు యంత్రాంగం వందలాది మంది సిబ్బందిని సేకరించి, వేకువ జామున

జరిపిన భూ ఆక్రమణల నుంచి పేదలను తరిమి వెయ్యాలని నిర్ణయించింది అధికార యంత్రాంగం. జిల్లా మొత్తం మీద దాదాపు 700 ఎకరాల భూమిని ఆక్రమించారు మార్క్సిస్టులు. ఇంత భారీ విస్తీర్ణంలో వేలాది మంది వేసుకున్న గుడిసెలు తొలగించడం అంటే చిన్నపని కాదు. దానికి వారి

కామ్రేడ్ల వీపులు సాపుచేయించింది వివేకానే!



పోలీసుల పాశవిక లాఠీ ఛార్జితో గాయపడ్డ చేనేత కార్మిక నేత సురేష్.

కమ్యూనిస్టు పార్టీలకు, భూమి సమస్యలకు దగ్గరి చుట్టరికం. దేశంలో ఆ పార్టీ బ్రతికి బట్టకట్టే ప్రతిచోటా భూమి సమస్య, వుండి తీరుతుంది. ఎన్టీఆర్, చంద్రబాబుతో జట్టు కట్టి, అధికారం పంచుకోవడం అలవాటైన తర్వాత మర్చిపోయారు కానీ, మన రాష్ట్ర రాజకీయాలలో నామమాత్రమై పోతున్నదన్న నిజం బాగా అర్థం చేసుకున్న నాయకులలో ఆయన ఒకరు. తమ పార్టీ ఊపిరి నిలవడం కోసం ఆయన ప్రారంభించిన భూ పోరాటానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన, వారికే కాదు, మొత్తం రాజకీయ

కొత్తూరు దగ్గర 400 ఎకరాల భూమి మార్క్సిస్టులు ఆక్రమించడం నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డికి కోపం తెప్పించింది. ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో వేలాది మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడం ద్వారా సిపిఎం పార్టీ బలపడడం ఆయనకు ఇష్టం లేదు. పాంచాల మంత్రి చేత కలెక్టర్, ఎస్పీలపై ఒత్తిడి పెంచి గుడిసెలు పీకేయించి ఆ తర్వాత పోలీసుల చేత అమాయక ప్రజలను చావబాదించారు.

రాష్ట్రంలో కూడా వారి పార్టీకి జీవన మార్గం భూ పోరాటాలే. ఇన్నేళ్ల తర్వాత ఎప్పుడో దారితప్పిన ఆ అలవాటును పునరుద్ధరించాడు మార్క్సిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బివి రాఘవులు. ఏదో ఒక తీవ్రమైన చర్య చేపట్టకుంటే, తమ పార్టీ వర్గాలలోనే సంభ్రమాశ్చర్యాలను కల్గిస్తున్నాయి. పార్టీ నుంచి పిలుపు రావడమే ఆలస్యం, బీదా బిక్కీ జనం వందలు, వేల సంఖ్యలో పొర్లబడి వస్తున్నారు. పోలీసు లాఠీ దెబ్బలు లెక్క చేయకుండా ముందు వరసలో నిలవడానికి



స్వర్ణభారత్ ట్రస్ట్
వెంకటాచలం,
నెల్లూరు జిల్లా. ఫోన్ : 0861-2383504

పెద్దల ఆశ్రమం



స్వర్ణభారత్ ట్రస్ట్ తన సేవా కార్యక్రమాలలో భాగంగా లాభాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో నడిపే ఈ పెద్దల ఆశ్రమం జులై 2 నుండి ప్రారంభం.

పిల్లలు దూరంగా ఉన్నవారికి, పిల్లలు లేనివారికి ప్రాధాన్యత
58 నుండి 75 సం॥ల వయస్సుగలవారై ఉండాలి.

* నిర్ణయించిన నెలవారీ రుసుము రూ॥ 2000/- (భోజనం, విద్యుచ్ఛక్తి, వేతనాలు కొరకు) చెల్లించవలెను. (ఒక్కొక్క గదికి ఇద్దరు చొప్పున)
* సింగల్ రూమ్ కోరువారు రూ॥ 2,500/- చెల్లించవలెను.
* సామూహిక వినోదం (టివి), గ్రంథాలయం, పత్రికలు, మంచం, పరుపు, అల్మరా, కుర్చీలు, టేబుళ్ళు వైద్యపరీక్షలు ట్రస్టు ఉచితంగా అందజేస్తుంది.
* డిపాజిట్‌గా రూ॥ 10,000/- భార్యాభర్తలు లేదా ఒకే కుటుంబానికి చెందిన వారైతే రూ॥ 15,000/- చెల్లిస్తే చాలు, ఈ మొత్తం తిరిగి వెళ్ళు సమయంలో తిరిగి ఇవ్వబడును. * సహాయకులను అనుమతించబడదు.
* ఎవరి వ్యక్తిగత పనులు వారే చేసుకోగల ఆరోగ్యస్థితిలో ఉండాలి.
* ఆసక్తి వున్నవారు జూన్ 27న ట్రస్ట్ ఆవరణంలో వైద్యపరీక్షలకు హాజరుకాగలరు.

ఈ పెద్దల ఆశ్రమములో చేరాలని ఆసక్తి ఉన్నవారు తమ ఫోటో పూర్తి వివరాలతో ట్రస్ట్ సి.ఇ.ఓ శ్రీధర్‌ను సంప్రదించగలరు. సెల్ : 9440446007

పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం చేస్తున్న భూ పందారాలు, నేతల భూ ఆక్రమణ వార్తలు వీరిలో ఆ కసిని ప్రేరేపిస్తున్నాయనడం నిజం. డబ్బున్న వారు, అధికారం వున్న వారు, పలుకుబడి కల్గినవారు, తమ దగ్గర ఓట్లు వేయించుకున్న వారు, వారితో లాలూచీ లావాదేవీలు కల్గినవారు కోట్లు విలువ చేసే భూములను అక్రమంగా, అన్యాయంగా తమ పరం చేసుకుంటున్నప్పుడు, తాము నాలుగు గజాల స్థలం స్వంత ఇంటి కోసం ఆక్రమిస్తే తప్పేమిటి అన్న భావనే వీరిని ఇంతగా వుద్రేక పరుస్తున్నదనడం నిజం. పోలీసు లాఠీలతో భూ పోరాటాన్ని అదుపు చేయగలమని భ్రమ పడుతున్న ప్రభుత్వ నేతలు, మంత్రులు పేదలలో కల్గుతున్న ఈ భావనలను అర్థం చేసుకోలేక పోవడం విచారకరం. ఒకరకంగా అది వారి ప్రారబ్దం అన్నా తప్పు కాదు.

నెల్లూరు జిల్లాలో కూడా సిపిఎం చేపట్టిన భూ పోరాటానికి అనూహ్య మద్దతు లభిస్తున్నది. కావలి వంటి ఒకటి రెండు చోట్ల స్థానిక దళితుల నుంచే వ్యతిరేకత వ్యక్తం అయిన మాట నిజం అయినా, అధిక భాగం విజయవంతమైనదనే చెప్పాలి. నెల్లూరు నగరంలో అయితే వారి పోరాటం సూపర్ సక్సెస్. ఎక్కడ ఖాళీ స్థలం కన్పిస్తే అక్కడంతా జెండాలు పాతిస్తున్నారు మార్క్సిస్టులు. మాగుంట లేఅవుట్, వేణుగోపాలస్వామి దేవస్థాన భూములు, కల్లూరుపల్లి, గుండ్లపాళెం, వావిలేటిపాడు, నారాయణరెడ్డిపేట వంటి అనేక ప్రాంతాలలో వీరు ప్రభుత్వ, దేవస్థాన, వక్ఫ్ భూములను ఆక్రమించి పారేశారు. విచిత్రంగా జిల్లా అధికార యంత్రాంగం వీటిని చూస్తూ ఊరకుంటూ వచ్చిందే తప్ప, ఆక్రమణలను అడ్డగించే ప్రయత్నం చేయలేదు. ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలన్నది కలెక్టర్ రవిచంద్ర వుద్దేశంగా కన్పడుతున్నది. సిపిఎం జిల్లా నేతలను పిలిపించి, ఖాళీ స్థలాల వివరాలు, ఇళ్ల స్థలం లేని పేదల పేర్లు తనకు ఇస్తే, తానే అందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తానని, పోరాటం సందర్భంగా వేసిన గుడిసెలను మీ వాళ్ల చేత మీరే స్వచ్ఛందంగా తీసి వేయించాలని కోరారట. అందుకు వారు సుముఖంగా కన్పించారు కూడా. ఈలోగా నెల్లూరు నుంచి పొదలకూరు వెళ్లే రోడ్డులో కొత్తూరు గ్రామం వద్ద 400 ఎకరాలను ఆక్రమించారు మార్క్సిస్టులు. ఇది నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానంద రెడ్డికి కోపం తెప్పించింది. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో వేలాది మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడం ద్వారా సిపిఎం పార్టీ బలపడడం తన రాజకీయ భవిష్యత్తుకు ప్రమా

నాలుగు గంటలకు కొత్తూరు వెళ్లి, గుడిసెలు పీకి పారేసి, వాటికి కాపలా వున్న పేదలను లాఠీలతో దావబాదింది. ఈ పోలీసు దాడి నగరంలోని సిపిఎం నేతలకు తెలిసి, వారు నిద్ర లేచి, జనాన్ని కూడేసుకుని వచ్చేటప్పటికే, కొత్తూరు గుడిసెలన్నీ ధ్వంసమై పోయాయి. ఆ తర్వాత అక్కడకు

నుంచి ప్రతిఘటన తప్పదు. అది జిల్లాలో ఎటువంటి శాంతిభద్రతల సమస్యలకు దారి తీస్తుందోనని అధికారులు భయపడుతున్నారు. కానీ తప్పదు కదా? పైగా ఆనం సోదరులిద్దరూ చాలా పట్టుదలగా వున్నారు. అక్రమంగా తొలగింపు వల్ల కలిగే రాజకీయ నష్టాన్ని, వారికి ప్రభుత్వం చేత ఇళ్ల



నెల్లూరు వేదాయపాళెం సెంటర్‌లో పోలీసు, సిపిఎం కార్యకర్తల మధ్య పెనుగులాట.

రాబోయిన నేతలు, పార్టీ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి, జైలుకు పంపారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణలో పోలీసు కొంత కటువుగా వ్యవహరించడం, కార్యకర్తలకు లాఠీ దెబ్బలు తగలడంతో, సిపిఎం పార్టీ

స్థలాల పట్టాలు ఇప్పించి, ఇందిరమ్మ పథకంలో ఇళ్లు కట్టించి ఇవ్వడం ద్వారా పూడ్చుకోవాలన్నది వారి ఆలోచన. అది ఎంతవరకు ఆచరణీయమో వేచి చూడాలి. మొత్తం మీద కలెక్టర్, ఎస్పీలకు మాత్రం ఇది ఎన్ని



సిపిఎం కార్యకర్తలపై దాడికి నిరసనగా నగరంలో మౌన ప్రదర్శన చేస్తున్న పార్టీ నేతలు.

దీన్ని రాష్ట్ర సమస్యగా మార్చింది. రాఘవులును నెల్లూరుకు పిలిపించి రచ్చ చేసింది. 20తేది నెల్లూరు నగరంలో బంద్ జరిపించింది. ఈ మధ్య కామ్రేడ్లతో దోస్తీ కట్టి వున్నారు కాబట్టి, తెలుగుదేశం కూడా ఈ బంద్‌లో పాల్గొనక తప్పలేదు. రెండూ కీలకమైన పార్టీలు కాబట్టి బంద్ విజయవంతమైంది. ఈలోగా జైలుకు వెళ్లినవారు కూడా బెయిల్ మీద విడుదలైనారు.

ఒక్క నెల్లూరు నగరంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా, సిపిఎం

సీసాల అమృతాంజనం పోసినా తగ్గని తలనొప్పి అనడం నిజం.

జమీన్‌రైతు
పొగతోట, నెల్లూరు - 524 001
సంవత్సర చందా
స్వదేశంలో రూ.200లు
విదేశాలకు రూ.1000లు
వివరములకు
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190

ఉపాధి హామీ పథకం ఇది నిజం ఉత్త మాటలే!

గ్రామీణ ప్రాంతాలలో కూలీల బతుకులకు భద్రత కల్పించి, జీవనోపాధి కల్పించాలన్న సంకల్పంతో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఒక కుటుంబానికి ఏడాదిలో కనీసం వంద రోజులు పని కల్పించడం, నైపుణ్యం అవసరంలేని పనులనే

పెంపుదల అధికారులు వుంటారు. మండల స్థాయిలో ఎంపిడివో, కార్యక్రమ అధికారి, ఇజిఎస్ ఇంజినీర్, ముగ్గురు సాంకేతిక అసిస్టెంట్లు మండల మహిళా సమాఖ్య, సోషల్ ఆర్గనైజర్‌లు వుంటారు.

గ్రామస్థాయిలో గ్రామసభ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, రిజిస్ట్రేషన్ అధికారి, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు ఈ పథకంలో సభ్యులుగా వుంటారు. పని కోరే కూలీల తరఫున పంచాయతీ కార్యదర్శి బాధ్యత వహించడంతో పాటు వారిని

ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్నాయి. ఈ పథకం కోసం స్పష్టమైన మార్గదర్శక సూత్రాలు రూపొందించినా జిల్లాలో అవి ఎక్కడా అమలు కావడం లేదు. ఈ పథకం ద్వారా చేపట్టే పనులలో పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం పంపిణీ చేసిన భూములను సాగులోకి తీసుకరావడానికి పనులు చేయవచ్చు. కాల్వలు పూడికతీత, చెరువు మరమ్మత్తు, ఎత్తిపోతల పథకం, బావులు, పంట కాల్వ, తదితర పనులు చేపట్ట

జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం పరిశీలించడానికి తోటపల్లిగూడూరు మండలంలోని వెంకన్నపాళెం, ముత్తుకూరు మండలంలోని పంటపాళెం గిరిజన కాలనీలను 'జమీన్‌రైతు' విలేకరులు సందర్శించడం జరిగింది. వెంకన్నపాళెం గిరిజన కాలనీలో చెరువు నుంచి పారుదల కాల్వ పూడిక తీసేందుకు 70వేల రూపాయల అంచనాలు తయారు చేశారు. రోజుకు 15 మంది

వుండగా కేవలం 60 రూపాయల వంతున మాత్రమే అధికారులు సంఘబంధం ద్వారా అందించారు. మిగిలిన 40 రూపాయల కూలీ డబ్బులను బ్యాంకులో జమ చేస్తామని అధికారులు చెప్పారని గిరిజనులు చెప్పారు. కూలీలు పనిచేసే చోట తాగునీటి వసతి, అల

వసతులు కల్పించడం లేదు

ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టే ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన వసతులు కల్పించడం



బాదూరు మస్తానమ్మ, పంటపాళెం.

లేదు. తాగునీరు, ఎండ కారణంగా సేద తీరేందుకు కూడా వసతి లేదు. చేసిన పనికి వంద రూపాయలు కూలీ చెల్లించాల్సి వుండగా కేవలం 60 రూపాయలు చెల్లించారు.

కూలీ చెల్లించడం లేదు

మా గ్రామంలో ఉపాధి హామీ పథకం ప్రారంభించి మూడు వారాలయ్యింది. రోజుకు 15 మంది కాల్వ



బాదూరు లక్ష్మయ్య, వెంకన్నపాళెం.

పనులు చేస్తున్నాం. ఇంతవరకు కూలీ డబ్బులు చెల్లించలేదు. గ్రామ సర్పంచ్‌ను అడిగితే అదిగో, ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నాడు. అధికారులు స్పందించి కూలీ డబ్బులివ్వాలి.

ఉపాధి హామీ పనుల్లో స్పష్టమైన మార్గదర్శక సూత్రాలు రూపొందించినా జిల్లాలో అవి ఎక్కడా అమలు కావడం లేదు. బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం పంపిణీ చేసిన భూములను సాగులోనికి తీసుకరావడానికి ఈ పథకంలో పనులు చేపట్టవచ్చు. అయితే అధికారులు ఇప్పటి వరకు తయారు చేసిన ప్రతిపాదనల్లో పేద ప్రజలకు సంబంధించిన పనులేవీ లేవు.

గుర్తించడం, ఈ పథకం ముఖ్య వుద్దేశం.

అయితే ఈ పథకం పట్ల, ప్రజా ప్రతినిధులు, అధికారులకు పూర్తి అవగాహన కొరవడడంతో పథకానికి తూట్లు పడుతున్నాయి. ఉపాధి హామీ పథకం గురించి ప్రజలకు వివరించడంలో అధికారులు విఫలం చెందారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, జిల్లా ఇజిఎస్ యూనిట్, జిల్లా కార్యక్రమ అధికారి, నాలుగు కార్యనిర్వాహక విభాగాలు, పనులు పర్యవేక్షణ, నిధులు, సామర్థ్యం

చైతన్యవంతులను చేయాలి. జాబ్ కార్డులు జారీ చేయడం పని కోరుతూ కూలీలు ఇచ్చే దరఖాస్తులను స్వీకరించడం కార్యదర్శి బాధ్యత. ఉపాధి హామీ పథకాన్ని జిల్లాలో 46 మండలాల్లో తొలివిడతగా మండలానికి ఒక్కో పంచాయతీలో ఈ పథకం ప్రారంభించి పనులు చేపట్టారు. పథకం ప్రారంభించిన నాడు కనిపించిన అధికారులు తిరిగి గ్రామాల వైపు చూడలేదు. కూలీలు పనిచేసే సమయంలో ఫీల్డ్ అసిస్టెంట్ తప్పనిసరిగా వుండాల్సి వుంటుంది. కొన్ని పంచాయతీలకు

వచ్చు. అధికారులు ఇప్పటి వరకు తయారు చేసిన ప్రతిపాదనలలో పేదలకు సంబంధించినవి లేకపోవడం దురదృష్టకరం.


గ్రామీణ ప్రాంతాలలో చేపట్టే పనులను పర్యవేక్షించాల్సిన ఈ పథకం కోసం నియమించిన అధికారులు పట్టణాల్లో నివాసం వుంటున్నారు. చుట్టపు చూపుగా గ్రామానికి వెళ్లి పనులను చూసి వస్తున్నారు. దీంతో పనిచేసే కూలీలలో కూడా ఈ పథకం పట్ల ఆసక్తి లేకుండా పోయింది. జిల్లాలో ఈ ఉపాధి హామీ పథకం ప్రారంభించి

వంతున కూలీలు కాల్వ పనులు చేస్తున్నారు. ఇంతవరకు వారికి కూలీ చెల్లింపులు జరగలేదు. నిబంధనల ప్రకారం 15 రోజులకొకసారి చేసిన పనికి కూలీ చెల్లించాల్సి వుంది. చేసిన పనికి కూలీ చెల్లించారా అని కూలీలను అడిగితే... అదిగో, ఇదిగో అంటూ సర్పంచ్ తాత్సారం చేస్తున్నాడని గ్రామస్తులు చెప్పారు. పనులను పరిశీలించి, తనిఖీ చేయడానికి ఎవరు వస్తున్నారని ప్రశ్నించగా గ్రామ సర్పంచ్ ఏసోబు తప్ప ఎవరూ రావడం లేదని అమాయకంగా సమాధానం చెప్పారు. ముత్తు

సట తీర్చుకొనేందుకు షామియానా, చిన్నపాటి గాయాలు తగిలితే ప్రాథమిక చికిత్స చేయడానికి మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలి. అయితే ఇవన్నీ కూడా కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. గ్రామంలో పనికోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పని కల్పించినా కూలీ డబ్బు చెల్లింపులో మాత్రం మార్గదర్శక సూత్రాలు పాటించలేదు.

చేపట్టిన పని, చేసిన పని గంటలు, శ్రమను పరిగణనలోకి తీసు

తరువాయి 14వ పేజీలో



కోడూరు వెంకన్నపాళెంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా తూతూ మంత్రంగా త్రవ్విన కాల్వ. ఇన్‌సెట్‌లో పథకం శంకుస్థాపన శిలాఫలకం.

అధికారులు రావడం లేదు

మా గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన కాల్వ పనులను పర్యవేక్షించేందుకు అధికా రులు ఇంతవరకు రాలేదు. గ్రామ సర్పంచ్ ఏసోబు ఆధ్వర్యంలోనే ఇంత వరకు పనులు చేస్తున్నాం. కూలీ డబ్బులు



చెల్లించేందుకు, పోస్టాఫీసు, బ్యాంకులో అకౌంట్ ప్రారంభించలేదు. కూలీ డబ్బులు ఎప్పుడిస్తారో కూడా చెప్పడం లేదు.

- చింతపూడి శేషయ్య, వెంకన్నపాళెం.

ఇంతవరకు ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకం జరగలేదు.

కేవలం గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో

మూడు వారాలయ్యింది. కొన్ని పంచాయతీలలో కూలీలకు చెల్లింపులు జరగ్గా, మరికొన్ని పంచాయతీలలో చెల్లింపులు

కూరు మండలం పంటపాళెం గిరిజన కాలనీ చేపట్టిన పనులకు మాత్రం కూలీలకు నగదు చెల్లించినా అవి సక్రమంగా జరగలేదు. వీరికి రోజుకు 100 రూపాయల కూలీ చెల్లించాల్సి

60 రూపాయలిచ్చారు

ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు కూలీ కేవలం 60 రూపాయలు మాత్రమే అధికారులు చెల్లించారు. మిగిలిన కూలీ డబ్బులు తర్వాత చెల్లిస్తామని చెప్పారు. తొలుత బ్యాంకులో కూలీ



డబ్బులు జమ చేస్తామని చెప్పిన అధికారులు, తర్వాత సంఘ బంధం ద్వారా నేరుగా డబ్బులు ఇప్పించారు.

- కత్తి బోడియ్య, పంటపాళెం.

కార్డులలో నమోదు చేయలేదు

ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో కాల్వ పనులు చేస్తున్నాం. ఆరు రోజులు పనికి కేవలం 360 రూపాయలు చెల్లించారు. చేసిన పనుల వివరాలు, కూలీ చెల్లింపు తదితర సమాచారాన్ని జాబ్ కార్డులలో



నమోదు చేయలేదు. ప్రతిరోజూ ఉదయం ఆరు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పనిచేస్తున్నాం.

- కత్తి చెంచురామయ్య, పంటపాళెం, గిరిజనకాలనీ.

[illegible]

20

రావినూతల సువర్నా కన్నన్

అతని నవ్వు చూశాక ఆమెక్కాస్త ధైర్యం వచ్చింది. అయినా మాట్లాడలేదు. పోనీ ఒకటి చెప్పండి! మీకు పిల్లన్నా, బల్లన్నా కూడా భయమేననీ, మిమ్మల్ని దూషించినా భయంతో ఎదురు చెప్పరనీ విన్నాను. అదెంత వరకూ నిజం? నిజమే! మెల్లగా అందామె. ఎందుకంత భయం? తెలియదు.. చిన్నప్పట్నుంచీ అంతే! పర్లేదు ఆ భయాన్ని నేను పోగొడతాను. మరో మాట! మీ బావ... అదే మిస్టర్ శశాంక్... మీకు ఈడే కదా... మిమ్మల్ని అతనికెందుకివ్వలేదు? చెప్పండి? మా అక్క చెప్పిన కారణమే నిజమైతే ప్రాబ్లమే లేదు.

మీ అక్క ఏం చెప్పారు! గభాల్న అంది కావేరి. మీ... మీ... తల్లితండ్రులు పోతే ఈ ఇద్దరూ కూడా మీ చిన్న మామయ్య ఇంట్లోనే పెరిగారు కాబట్టి అన్నా చెల్లెళ్ల అనుబంధం ఏర్పడిందే తప్ప, బావా మరదళ్ల అనుబంధం అస్సల్లేదని! కావేరి గుండె ఝల్లుమంది. శశి బావకీ, నాకూ మధ్య అన్నాచెల్లెళ్ల అనుబంధమా? నో..! కాదు! నేన తన్ని ప్రేమించాను! అతనంటే నాకు ప్రాణం! అంటూ అరవాలని పించింది. అయితే రెండు గంటలకి ముందు మహేష్ వచ్చి ఇచ్చిన వార్నింగ్ ఆమె మర్చిపోలేదు అందుకే... ఉ! అనేసింది. దట్స్ నేచురల్..! మీరు నాకు నచ్చారు. నేను మీకు నచ్చానంటే నా గురించిన విషయాలు కూడా చెప్పాలిగా. నా పేరు విక్రమభట్టు... ఇక్కడంతా విక్రమ్ అంటే... అమెరికాలో భట్ అంటారు. నా డిగ్రీలు తెలుసుగా! నాకు ఇండియన్ కల్చర్ అన్నా, ఇండియన్స్ అన్నా చాలా ఇష్టం మాది సంపన్న కుటుంబం. అందుకే నేను చాలా ఏళ్లుగా అమెరికాలో చదువుకున్నాను మా పేరెంట్స్ కోరిక మేరకు. ఇప్పుడు మా పేరెంట్స్ పోయినా... భారతీయ సంస్కృతిని కాంక్షిస్తున్న కొన్ని పరిస్థితుల్లో ఇండియా రాలేక పోతున్నాను. ఓ ఫైన్ మార్నింగ్. ఛలో భారత్! అన్నా ఆశ్చర్య పోనక్కర్లేదు. ఇటీవలే టెన్ క్రోర్స్ పెట్టి మంచి ఇల్లు కొనుక్కొన్నాను. ఖరీదైన రెండు కార్లున్నాయి. ఇంటికి తగ్గ హంగులున్నాయి. ఇంక నా అలవాట్లు. నేను ఎప్పుడూ కాదు గానీ... ఏదైనా ఫంక్షన్స్‌లో తప్పనిసరి పరిస్థితుల్లో, ఎప్పుడైనా లిక్కర్ తీసుకుంటాను. అదీ మితంగా. నాన్‌వెజ్ తినను. కానీ ఎగ్ మాత్రం తింటాను. నాకు... అన్నమయ్య త్యాగయ్య కీర్తనలంటే ఇష్టం! హమ్మయ్య! అన్నీ చెప్పేశాను. ఇవన్నీ మీకు నచ్చాయంటే నేనూ నచ్చినట్టే. లేదంటే నిర్మొహమాటంగా చెప్పెయ్యండి! అన్నాడతను నవ్వేస్తూ. అతను చెప్పిన విధానం ఆమెకు నవ్వు తెప్పించింది. సన్నగా నవ్వింది.

ఓహ్! అయితే ఓకే అన్నమాట! అన్నట్టు మరో ముఖ్య విషయం చెప్పడ మరిచాను! కంగారుగా అన్నాడతను. ఏవిటి? నేనిక్కడ ఆస్తిపాస్తుల లావాదేవీలన్నీ క్లియర్ చేసుకున్నాను. ఇంక మనం ఇండియా రావడం చాలా తక్కువ. వచ్చినా ఓ వారం వుండి వెళ్లిపోదాం. ఆఫ్‌కోర్స్! నీకు రావాలంటే ఎప్పుడైనా రావచ్చు! ఉ! మిస్టర్ శశాంక్ మాత్రం ఇక్కడేం చేస్తారు! అతను కూడా మనతో పాటు వచ్చేస్తే ఆ చదువేదో అక్కడే చదువుకోవచ్చుగా! ఏవిటి? అంది కావేరి చివ్వున తలతిప్పి. అవును మిస్ కావేరీ! అతను నీకు

> **జరిగిన కథ**
>
> ఒక పథకం ప్రకారం కావేరికి పెళ్లి సంబంధం తీసుకొచ్చింది సుమిత్ర. వరుడు అమెరికాలో పెద్ద డాక్టర్ అని చెప్పింది. పెళ్లిచూపులకొచ్చిన డాక్టర్ విక్రమ్ ఒకసారి కావేరితో మాట్లాడుతానంటాడు...
>
> ఇక చదవండి...

అన్నలాంటి వాడు. తనూ తల్లితండ్రులు లేనివాడు. మనతో పాటు వుంటే ఏం? మీరు పిల్చినా తను రాడు లెండి! భారంగా అందామె. నిజమే! అతను ఆత్మాభిమానం గలమనిషి. అంతేకాదు. చాలా మంచిమనిషిలా వున్నాడు. ఐ లైక్ హిమ్! మెచ్చుకోలుగా అన్నాడతను. ఏమ్మా! ఇంకా మీ ముచ్చట్లు కాలేదా? అంటూ వచ్చింది జయప్రద నవ్వుతూ. సిగ్గుపడిపోయారిద్దరూ. ఉ! ఇంకేం చెప్పక్కర్లేదు. ఇద్దరూ ఒకర్నొకరు బాగా ఇష్టపడ్డారని వాళ్ల మొహాలే చెప్తున్నాయి. సుమిత్ర గారూ! మరోసారి స్వీట్ తినిపించండి! అంది జయప్రద బిగ్గరగా. అందరూ కిలకిల్లాడుతూ వచ్చేశారు. క్షణాల్లో స్వయంగా అందరికీ స్వీట్ పంచింది. జరిగే దాంతో తనకేం నిమిత్తం లేనట్టు చూస్తుండి పోయింది కావేరి. మరైతే లగ్నాలెప్పుడు? అంది జయప్రద. మీరెప్పుడంటే అప్పుడే! రేపైనా మేం సిద్ధమే! అన్నాడు జనార్దన్ ఉత్సాహంగా!

మామయ్యా... చిన్నమాట! మెల్లగా అన్నాడు శశాంక్. ఏమిట్రా? అన్నాడతను శాంతంగా. మన భార్గవ్ అంకుల్ని కూడా రానీయండి. ఆయన లేకుండా కావేరి పెళ్లి చెయ్యడం... అంత బావుండదు! ఆయన దేశంలోనే లేడుగా! కళ్లు దిద్దించాడు జనార్దన్. వచ్చేస్తారుగా? భార్గవంకుల్ ఎవరు? అన్నాడు విక్రమ్. అతను... అతను... మా మేనేజర్. ఆయనకి మా కావేరంటే ప్రాణం. అంది సుమిత్ర అందుకుంటూ. అలాగా? ఆయనెక్కడికెళ్లారు? ఆఫీసు పని మీద అమెరికా వెళ్లారు. రావడానికి టైమ్ పడుతుంది అన్నాడు జనార్దన్. అతను రాకముందే, ఎంతో తొందరగా పెళ్లి చేసి కావేరిని పంపేద్దామా అని అతనికి మహా ఆత్రంగా వుంది.

అమెరికాయే కదా! వెళ్లగానే మేమే కలుస్తాం... అలా కాదు డాక్టర్ విక్రమ్! ఆయన మాకు తండ్రిలాంటివారు. ఆయన లేకుండా పెళ్లి జరగడం నాకే కాదు. కావేరిక్కూడా ఇష్టం వుండదు! అన్నాడు శశాంక్ వేడికోలుగా. ఏం కావేరీ! మీ భార్గవంకుల్ వచ్చేదాకా పెళ్లి వాయిదా వేద్దామంటావా? ఆమెకేసి సూటిగా చూస్తూ అన్నాడు మహేష్. ఒద్దొద్దు! ఆయన కోసం పెళ్లాపనక్కర్లేదు! అనేసి గభాల్న లేచి వెళ్లిపోయింది కావేరి. బిత్తరపోయారంతా. సుమిత్ర గారూ! అమ్మాయి ఏదో అనీజీగా కనిపిస్తోంది. ఎనీ థింగ్ రాంగ్? అనుమానంగా అంది జయప్రద. ఛ! ఛ! అదేం లేదు. చెప్పానుగా. అదసలే కంగారు మనిషి. నలుగుర్ని చూసేసరికి కంగారెక్కువయ్యింది! దానికితోడు, వరుడితో ఏకాంతంగా మాట్లాడ్డం... కసుక్కున నవ్వింది సుమిత్ర అదేదో పెద్ద జోక్ అన్నట్టు. అయితే సరే... రేపు విదియ, శనివారం మంచి ముహూర్తం వుంది. ముందే బ్రాహ్మణుడ్ని కను క్కున్నాం. అది స్థిరం చేసెయ్యండి. పెళ్లవగానే తిరుమల దేవుడ్ని దర్శనం చేసుకున్నాక, మిగతా తతంగాలూ పూర్తి చేసుకుని అమెరికా ఫ్లైట్ ఎక్కేస్తారు! నిర్ణయించేసింది జయప్రద.

ఒక్క శశాంక్ తప్ప అందరి మొహాల్లోనూ ఆనందం తాండవించింది. శశాంక్‌కేం చెయ్యాలో తోచలేదు. ఎంతైనా భార్గవ్ లేకుండా కావేరి పెళ్లి చెయ్యడం అతనికి సుతరామూ ఇష్టం లేదు. అందుకే ఆ రాత్రి లాయర్ గారింటికెళ్లి విషయమంతా చెప్పేశాడు. ఏవిటి... కావేరికి పెళ్లా? మాట మాత్రం మాకెవరికీ చెప్పకుండానే! అంటూ విస్తుపోయాడాయన. ఇందులో ఏదో మోసం వుంది! అంటూ భార్గవ్‌కి ఫోన్ చేసి పరిస్థితి అంతా వివరించాడు. ఆ పెళ్లి జరక్కుండా చూడండి! నేను వెంటనే బయల్దేరి వచ్చేస్తున్నాను! అన్నాడు భార్గవ్. అన్నట్టుగానే మూడో నాటికల్లా ఇండియాలో అడుగు పెట్టాడు. అప్పటికే వంశధారంతా పెళ్లి శోభతో కళకళలాడి పోతోంది. ఆ సమయంలో హఠాత్తుగా భార్గవ్‌ని చూసిన జనార్దన్ దంపతులేకాక మిగతా వాళ్లూ తెల్లబోయారు. ఏవిటి! కావేరికి పెళ్లి కుదిరిందా? ఎలాంటి ఉపోద్ఘాతమూ లేకుండానే అన్నాడు భార్గవ్. అవును భార్గవ్ గారూ! మంచి సంబంధం వస్తే... కాదన్లేక పోయాం... అంటూ పెళ్లికొడుకు వివరాలు ఏకరవు పెట్టారు జనార్దన్ దంపతులు. ఈ సంబంధం కావేరికి ఇష్టమేనా! సూటిగా అడిగాడు భార్గవ్. ఎంతమాట! దానికిష్టం లేకుండా చేస్తామా? దీర్ఘం తీసింది సుమిత్ర.

అతను మారు మాట్లాడకుండా సరాసరి కావేరి గదిలో కెళ్లాడు. అతన్ని చూసి గభాల్న లేచి... అంకుల్! మీరా? మీరెప్పుడొచ్చారు! అంది ఆశ్చర్యం, ఆనందం నిండిన గొంతుతో. నీకు కంగ్రాట్స్ చెప్పాలని పరుగెత్తుకొచ్చాను! గంభీరంగా అన్నాడు భార్గవ్. ఆమె మొహం వాడిపోయింది. చెప్పు..! ఇప్పుడే పెళ్లి తతంగం ఏమిటి? మాట మాత్రం నాతో చెప్పకుండా మైనారిటీ తీరని నీకు, చదువు ఓ కొలిక్కిరాని ఓ చిన్న పిల్లకి అర్ధాంతరంగా పెళ్లి చేసి ఇంకో దేశానికి పంపాల్సిన అగత్యం ఏం వచ్చింది? అరిచినట్టు అన్నాడు భార్గవ్. ఆమె ఏడుస్తుండి పోయిందే తప్ప మాట్లాడలేదు. అయినా అతను జాలిపడలేదు. ఛ! అలా ఏడవకు! ఇంత పిరికి వాళ్లంటే నాకసహ్యం! నేను నీకు బంధువుని కాకపోవచ్చు. ఆత్మీయుడ్ని కాకపోవచ్చు! కానీ మీ నాన్నగారి దగ్గర పనిచేసిన విశ్వాసపాత్రుడైన నౌకర్ని. అవసాన కాలంలో మీ నాన్నగారు నీ మంచి చెడ్డలన్నీ నన్ను చూడమనీ కన్నీళ్లు పెట్టుకొని అర్థించారు. ఆయన మాట మీదే మీ వాళ్లు నన్నెంత అవమానించినా టైము కాదని నోరు మూసుకుని ఊరుకున్నాను. ఇవన్నీ నీకు తెలుసు. తెలిసీ మాట మాత్రం నాకు చెప్పకుండా ఈ పెళ్లికి ఒప్పుకున్నావు! ఎందుకు? ఎందుకీ సాహసం చేశావు? ఆమె రెక్క పట్టుకుని గుంజుతూ అన్నాడతను. అతనికి ఎవరి మీదా, ఎప్పుడూ రానంత కోపం వచ్చింది కావేరి మీద. నేనేం చెప్పలేను! నన్ను క్షమించండంకుల్! ఏడుస్తూ అతని కాళ్ల మీద పడిపోయింది కావేరి. అతని కోపం ఒక్కసారిగా చల్లారిపోయింది. ఆమెని లేవదీసి కూర్చోపెట్టి, తనూ పక్కన కూర్చుని కళ్లు తుడుస్తూ అబద్ధం ఆడకుండా ఒకటి చెప్పు? నువ్వు శశిని ప్రేమించడం లేదూ? అతన్నే పెళ్లాడనుకోలేదూ? అతని తోడిదే జీవితం అని కలలు కన లేదూ? అన్నాడు అనునయంగా.

లేదు! నేనెప్పుడూ బావని పెళ్లాడనుకోలేదు! అంటూ బావురుమంది. ఏదో చెప్పబోయిన కావేరి, మళ్లీ మార్చుకుని. అనుమానంగా వెనక్కి చూశాడు భార్గవ్. గుమ్మంలో జనార్దన్ కుటుంబం అంతా తీక్షణంగా చూస్తున్నారతనికేసి. ఏవిటి మిస్టర్ భార్గవ్! కన్నతండ్రిలా దాన్ని దబాయిస్తున్నారు. మంచి సంబంధం వచ్చింది. బాధ్యతలు వున్నాయి కాబట్టి చూశాం. ఈ సంబంధం కావేరికి, శశికి కూడా బాగా నచ్చింది. అతను తొందరగా వెళ్లిపోవాలి. అందుకే పెళ్లి తలపెట్టాం! ఇందులో మమ్మల్ని నిందించాల్సిందీ, అమాయకురాలైన కావేరిని నిలదియ్యడానికి ఏం వుంది! కోపంగా అన్నాడు జనార్దన్. ఈ సంబంధం కావేరికీ, శశికీ కూడా నచ్చిందా? ఈ మాట ఆ దేవుడే దిగివచ్చి చెప్పినా నమ్మను! వాళ్లిద్దరూ ఒకరంటే ఒకరు ప్రాణంగా వుంటారని నాకు తెలుసు. మీరే ఏదో భయపెట్టి, భ్రమపెట్టి వాళ్లని ఒప్పించారు! ఇది నేను సహించను! ఎప్పుడూ లేనంతగా అరిచాడు భార్గవ్. సహించక ఏం చేస్తారు? పెళ్లికి రారు... అంతేగా? మీరు రాకపోయినా ఈ పెళ్లి ఆగదు! మర్యాదగా వెళ్లండి! లేకపోతే మా మేనేజర్ అన్న సంగతి కూడా ఆలోచించను! అంతకన్నా గట్టిగా అన్నాడు జనార్దన్. నేను మీ మేనేజర్ని కాదు! మీ అన్నగారి మేనేజర్ని! నాకు ఈ సంస్థలోనూ, మీ కుటుంబంలోనూ చాలా అధికారాలున్నాయి. కావాలంటే విల్లు తెప్పిస్తాను. చూసుకోండి? వాళ్ల ఘర్షణకి కంగారు పడిపోయారంతా! అంకుల్! మీరిప్పటికెళ్లండి. మనం మళ్లీ మాట్లాడుకుందాం! వేడికోలుగా అంది కావేరి. అలాగే! కానీ ఈ పెళ్లి చేసుకోనని చెప్పు? కుదరదు అంకుల్! ఏం? ఎందుక్కుదరదు? అతను... అతను... నాకు బాగా నచ్చాడు! రెండు చేతుల్లోనూ మొహం దాచుకుని ఏడుస్తూ అంది కావేరి! ఆ..! ఆ! ఏడుపే చెప్తోంది. అతనంటే నీకెంత ఇష్టమో! ముందా శశిని పిలవండి! అరిచాడు భార్గవ్. సుమిత్ర ఏం జరుగుతుందో అన్నట్టు కంగారు పడిపోతోంది. జనార్దన్ భయంగానే వున్నా.. ఏవిటండీ మీ దౌర్జన్యం! మా పిల్ల! మా ఇష్టం! మీ పెత్తనమంతా బైట చూపించుకోండి! ఈ పెళ్లి అనుకున్న టైమ్‌కి అనుకున్నట్టు జరుగుతుంది! అన్నాడు మేక గాంభీరం చూపిస్తూ.

భార్గవ్ కళ్లు చింతనిప్పులై పోయాయి. చూస్తాను. ఎలా జరుగుతుందో నేనూ చూస్తాను! అంటూ విసురుగా వెళ్లిపోయాడు. కాలం స్తంభించినట్టయిందందరికీ. వంశధార పరిసరాలు, తోటలు లైట్ల కాంతులతో ధగధగలాడుతున్నాయి. పెళ్లి మండపంలోని పూలు సువాసనలు వెదజల్లుతున్నాయి. ఎవరికి వారే ఈ పెళ్లి భారమంతా తామే మోస్తున్నట్లు హడావిడిగా తిరుగుతున్నారు. అయితే మధ్యాహ్నం దాకా కూలీవాడి కన్నా ఎక్కువగా పనిచేసిన శశాంక్ మాత్రం ఆ ప్రాంతాల్లో లేడు. అతని కోసం చాలాసేపు వెతికాయి భార్గవ్ కళ్లు. జనార్దన్ దంపతులు, భార్గవ్ ఎలాంటి గొడవ చెయ్యకుండా పెళ్లిలో పాల్గొనడం చూసి తేలిగ్గా ఊపిరి తీసుకున్నారు. భార్గవ్ ఏదో అనుమానంతో మేడ మీది శశాంక్ గదిలోకెళ్లాడు. అతని అంచనా తప్పు కాలేదు. శశాంక్ మంచం మీద బోర్లాపడి కుళ్లి కుళ్లి ఏడుస్తున్నాడు. తలుపుతీసిన శబ్దం రావడంతో తృళ్లిపడి లేచి భార్గవ్‌ని చూసి మరింత కంగారుపడి కళ్లు తుడుచుకున్నాడు. పెళ్లి మండపంలోని పూలపుప్పొడి కళ్లనిండా పడి వాచిపోయాయంకుల్! అందుకే ఇలా వచ్చి పడుకున్నాను. ఏవిటిలా వచ్చారు? అన్నాడు అతనికెదురెళ్తూ. అతను మాట్లాడకుండా తలుపు వేసి గడియపెట్టాడు. అలా కూర్చో! అన్నాడు ఆజ్ఞాపించినట్టు. మంత్ర ముగ్ధుల్లా కూర్చుండి పోయాడు శశాంక్. ఇప్పుడు చెప్పు? అన్నాడు భార్గవ్ అతని పక్కనే కూర్చుంటూ. ఏవిటి? అదే నీ కళ్లు ఎందుకంతలా వాచి ఎర్రగా వున్నాయో? అదే పుప్పొడి..! శశీ! నన్ను గురించి ఏమనుకుంటున్నావ్? తీక్షణంగా అన్నాడు భార్గవ్. అతను మాట్లాడలేదు. అసలెందుకిలా జరుగుతుంది? మళ్లీ భార్గవ్ అన్నాడు. రాసిపెట్టి వుందంకుల్! కాదు! మీరు కొత్తగా రాస్తున్నారు! అంకుల్! పోయిన మీ అమ్మానాన్నల మీద కాదు. నువ్వు ప్రాణంగా ప్రేమించే కావేరి మీద ఒట్టేసి చెప్పు! ఈ పెళ్లి నీకు ఆనందంగా వుందా? నిలదీశాడు భార్గవ్.

(సశేషం)


కొండ క్రింద గ్రామాల్లో సందడి

వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని కొండ క్రింద గ్రామాలు గతంలో కాలిబాట కూడా లేక ఎవరూ వెళ్ల సాహసం చేసేవారు కాదు. అటువంటి గ్రామాలకు ఇటీవల రహదారుల సౌకర్యం ఏర్పాటు చేయడంతో ఈ గ్రామాలు సందర్శకులతో కళకళలాడుతున్నాయి. కొండ క్రింద గ్రామాల్లో

పుణ్యక్షేత్రాలే కారణం

దేవుడు వెలంపల్లి, కోలితోట, కోన మల్లీశ్వరికోన పుణ్యక్షేత్రాలు అనాదిగా గుర్తింపు పొందాయి. సరైన వసతి లేక ఏడాదికోసారి జరిగే ఉత్సవాల్లో జనం పాల్గొనేవారు. దేవుడు వెలంపల్లిలో 37 లక్షలు వెచ్చించి నిర్మించ తలపెట్టిన ఈశ్వరయ్య ఆలయ నిర్మాణ శంకుస్థాపనకు ఇటీవల కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో 10వేల మంది ప్రజలు పాల్గొన్నారు. కోలికోటలోనూ చెంచులక్ష్మమ్మ గుడి అందంగా నిర్మించారు. కొండలపై వుండే కోన మల్లీశ్వర

తొరవ 14వ పేజీలో



నెల్లూరులో జరిగిన ఏడుకొండల స్వామి ఊంజల్ సేవ.

కలెక్టర్‌కు ప్రసన్న లేఖాస్త్రం

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మాజీ మంత్రి సర్వప్ప రెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు అవినీతిమయమైపోయాయని జిల్లా కలెక్టర్ రవిచంద్రకు ఘాటు లేఖ వ్రాశారు. ఎస్సీ కార్పొరేషన్, బిసి కార్పొరేషన్, బిటిడిఏ, సర్వశిక్ష అభియాన్, నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజె

అన్నీ అవినీతిమయం

క్టుల్లో జరిగిన అవినీతిని వివరిస్తూ ఈ శాఖలన్నింటికీ కలెక్టర్ ఛైర్మన్‌గా వుంటూ ఎలా చూస్తూ ఊరుకొంటారని ప్రశ్నించారు. ఈ శాఖలకు సమీక్షా సమావేశాలు జరపని కలెక్టర్ ధోరణిని ప్రసన్నకుమార్‌రెడ్డి తప్పు పట్టారు. ఎస్సీ కార్పొరేషన్‌లో ఇడిగా పనిచేసిన వ్యక్తి జలదంకి మండలంలో నిధులు ఎక్కువగా కుమ్మరించడానికి కారణమేమిటన్నారు. ఇక్కడి ఇంజినీరింగ్ విభాగంలో ఇఇగా వున్న వ్యక్తి అవినీతికి పాల్పడుతున్నట్లు సవాలక్ష ఆధారాలున్నా వున్నతాధికారులు ఎందుకు ఊరుకొంటున్నారో సమా

తొరవ 14వ పేజీలో

తహసీల్దార్ల బదలీల్లో పాంచాల మంత్రి హస్తం!

ఇటీవల జిల్లాలో జరిగిన తహసీల్దార్ల బదలీల్లో పాంచాల మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హస్తం ప్రస్ఫుటంగా కనపడింది. మంత్రి చెప్పినట్లే బదలీలన్నీ జరిగాయి. సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని ఇందుకూరుపేట తహసీల్దార్‌గా మంత్రి మనిషి వెంకటరావు రావడం చర్చనీయాంశమయ్యింది. గతంలో ఇందుకూరుపేట తహసీల్దార్‌గా పనిచేసిన శ్రీనివాసులురెడ్డిపై పలు అవినీతి ఆరోపణలు రావడంతో ఆయన సెలవుపై వెళ్లారు. బుచ్చిరెడ్డిపాళెం తహసీల్దార్ ఉమాదేవిని ఇందుకూరుపేటకు కాంగ్రెస్ నాయకులు తెచ్చే ప్రయత్నాలు చేశారు. కాని బుచ్చి కాంగ్రెస్ నాయకులు ఆమెను ఇందుకూరుపేట పంపలేదు. అయితే ఇంతలో ఆనం రామనా

ఛాన్స్ కొట్టిన ఇందుకూరుపేట తహసీల్దార్

రాయణరెడ్డి ఈ వ్యవహారంలో తలదూర్చారు. సెక్రటరియేట్‌లో పనిచేస్తూ చిల్లకూరుకు తహసీల్దార్‌గా బదలీ అయిన వెంకటరావు ఏకంగా ఇందుకూరుపేటలో బాధ్యతలు తీసుకొనేలా చేశారు. పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా భూసేకరణ పనులు వేగంగా జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఇందుకూరుపేట తహసీల్దార్‌గా ఆనం సోదరుల మనిషి బాధ్యతలు స్వీకరించడం మండలంలో చర్చనీయాంశమయ్యింది.



నెల్లూరులో జరిగిన పసిమొగ్గలు లఘు చిత్రం యూనిట్ పరిచయ కార్యక్రమంలో అమరావతి హోటల్ అధినేత కృష్ణారెడ్డి, సిద్ధార్థ ల్యాబ్ అధినేత నవనాథరావు, హీరో హీరోయిన్లు శివరమేష్, అలియా.



బిరదవాడ హెడ్మాస్టర్ మోచర్ల మోహన్‌రావు తక్కువ ఖర్చుతో సైన్స్ పరికరాలు కనుగొన్నందుకు విశాఖపట్నంలోని అర్పిత సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆంధ్ర రత్నం అవార్డుతో సత్కరించింది.

అనాథలుగా గంగపుత్రులు

ఒకప్పుడు సముద్రుడిని నమ్ముకొని బాగా బతికిన గంగపుత్రులు అనాథలుగా మారి కాలం వెళ్లదీస్తున్న వైనం చూసేవారి కళ్లు చెమర్చేలా చేస్తుంది. కక్షలు, కార్పణ్యాలు జన జీవితాన్ని ఎలా ఛిద్రం చేస్తాయన్న విషయం లోకానికి వెల్లడయ్యేలా చేస్తుంది. కావలి మండలంలోని పెదపట్టపుపాళెంగా పిలవబడే చెన్నాయపాళెంలో రాజకీయ కక్షల కారణంగా మత్స్యకారులు సర్వం పోగొట్టుకొన్నారు. కలిసి జీవనం కొనసాగించే పరిస్థితి లేకపోవడం వల్ల ఒక వర్గానికి చెందిన 200 కుటుంబాలు సీతారామనగరం అనే ప్రాంతంలో చిన్న తాటాకు గుడిసెల్లో నివసిస్తున్నారు. ఇక్కడ విద్యుత్ సౌకర్యం లేదు. మంచినీటి సౌకర్యం లేదు. చెన్నాయపాళెంలో తాము విడిచి వచ్చేసినా వారి తెప్పలు, వలలు, మోటార్లను తిరిగి తెచ్చి ఇచ్చిన అధికారే లేరు. కాని వీటిని ఈ గంగపుత్రులు అడగడం లేదు. కాని ప్రభుత్వ అనుమతితో ప్రస్తుతం నివాసం ఏర్పాటు చేసుకొని వున్న సర్వే నెం.459లో 7.36 సెంట్లు, 460లో 3.78 సెంట్లు, 462లో 7.34 సెంట్లు భూమికి ఇంటి నివేశన పట్టాలివ్వాలని ఆర్డీవోను కోరుతున్నారు. కాస్తాకూస్తో సాగుభూమి ఇప్పిస్తే ఎలాగోలా బతికేస్తామంటున్నారు. కక్షలు కార్పణ్యాలకు దూరంగా మసలుతామని హామీ ఇస్తూ వీరు కోరుతున్న కోరిక పెద్దదేమీ కాదు.

పొంచి వున్న ప్రమాదం!

నెల్లూరు రూరల్ మండలం గుడిపల్లిపాడు టర్నింగ్‌లో వున్న హైటెన్షన్ విద్యుత్ టవర్ ద్వారా ప్రమాదం పొంచి వుంది. పొలాల మధ్య వున్న ఈ టవర్ అడుగు కాంక్రీట్ దిమ్మెలు పూర్తిగా దెబ్బ

కార్యదర్శుల ద్విపాత్రాభినయం

తోటపల్లిగూడూరు మండలంలో పంచాయతీ రెవెన్యూ కార్యదర్శులు కారత తీవ్రంగా వుంది. 22 గ్రామ పంచాయతీలకు ఆరుగురు రెవెన్యూ, మరో ఆరుగురు పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నారు. ఒక్కొక్కరు నాలుగైదు గ్రామాల బాధ్యతలు నిర్వహించాల్సి వస్తుంది. దీంతో గ్రామాలలో పనులు జరగడం లేదు. ఉపాధి హామీ పనుల సర్వే కూడా నత్తనడకన సాగుతుంది. రెవెన్యూ వసూళ్లు తలారులు చేస్తున్నారు. పనుల కోసం వచ్చేవాళ్లు నెల్లూరులో కార్యదర్శుల ఇళ్లు వెతుక్కోలేక, ఫోన్లు చేయలేక చచ్చిపోతున్నారు. నాలుగు నెలల నాడు సస్పెండ్ అయిన రెవెన్యూ కార్యదర్శి శివయ్య ఈనాటి వరకు ఛార్జి అప్పగించక పోవడంతో కోదూరు, మందపం, ఈదూరు గ్రామాల రికార్డులు గందరగోళంగా తయారయ్యాయి. ఈయన నుంచి ఛార్జి తీసుకోవడం అధికారులకు సాధ్యం కావడం లేదు. మేజరు పంచాయతీ కోదూరుకు పర్మినెంటు రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శి లేక స్థానికులు నానా తంటాలు పడుతున్నారు. జిల్లా కలెక్టర్ కార్యదర్శుల లోటును గూర్చి పట్టించుకోక పోవడాన్ని సర్పంచ్‌లు, ఎమ్పీటీసిలు తప్పు పడుతున్నారు. ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని కార్యదర్శుల కారతను తీర్చాల్సిన అవసరం ఎంతైనా వుంది.



నెల్లూరులో వెంగళరావునగర్‌లో అతిసార వ్యాధిగ్రస్తులకు తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ సెల్ నేతృత్వంలో మందులు పంచుతున్న వైటి నాయుడు, కిలారి వెంకటస్వామినాయుడు, డాక్టర్ శివప్రసాద్, ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి తదితరులు.



సంభ్రమాశ్చర్యాలు గొలిపే సరికొత్త లైట్లు

ఇంటి అందాలను లైట్లు ద్విగుణీకృతం చేస్తాయని కచ్చితంగా చెప్పొచ్చు. స్వంత ఇళ్లలో ఎవరి స్థాయిని బట్టి వాళ్లు రకరకాల లైట్లు అమర్చుకొంటారు. జనం అభిరుచిని గమనించిన నెల్లూరు ఆర్టీసి బస్టాండ్ వద్ద నందాస్ వరల్డ్ నిర్వాహకులు వారిని అట్టే ఆకర్షించే సరికొత్త లైట్లు తమ షాపులో అందుబాటులో వుంచారు. చైనా నుంచి వీటిని దిగుమతి చేసుకొన్నారు. ఈ లైట్లలో క్రిస్టల్ ఫ్లవర్, ప్లాస్మ డిస్కో గోల్డెన్ ఫిష్, హార్స్, డెకరేటింగ్ రకాలున్నాయి. ఈ లైట్లన్నీ కూడా గృహాలలో టేబుల్, షోకేసులలో అమర్చుకొంటే ఎంతో అందంగా వుంటాయి. జనం అభిరుచులు, అవసరాలు మారడంతో ప్రయోగాలు చేసి సరికొత్త లైట్లను వివిధ కంపెనీలు మార్కెట్లోకి విడుదల చేస్తున్నాయి. డిస్కో ఫ్లవర్ లైట్ గుండ్రంగా వుంటుంది. దీనికి బ్యాటరీలతో నిమిత్తం లేకుండా విద్యుత్ సహాయంతో పనిచేస్తుంది. స్విచ్ ఆన్ చేసినప్పుడు వినడానికి సొంపుగా వుండే సంగీతం వుంటుంది. గోల్డెన్ ఫిష్ టేబుల్ ల్యాంప్‌ను మెటాలిక్‌తో తయారు చేశారు. ఇది రాత్రిపూట ధగధగ మెరుస్తూ కనిపిస్తుంది. గుర్రం ఆకారంలో వుండే లైట్ కూడా మెటాలిక్‌తో తయారు చేయబడింది. దీని లోపలి భాగంలో చిన్న బల్బు ఏర్పాటు చేయడంతో రాత్రిపూట మంచి కాంతిని ఇస్తుంది. కొన్ని డెకరేటింగ్ లైట్లు స్టాండ్‌లపై వుండేట్లు తయారు చేశారు. ఈ స్టాండ్‌కు మూడు స్విచ్‌లు, ఆరు లైట్లను ఏర్పాటు చేశారు. తొలి స్విచ్‌కు రెండు బల్బులు, రెండవ స్విచ్‌కు నాలుగు బల్బులు, మూడవ స్విచ్‌కు ఆరు బల్బులు వెలిగే విధంగా దీనిని రూపొందించారు. దీనిని ఒకచోటనుంది మరోచోటుకు సులభంగా

తరువ 14వ పేజీలో



మహిళల మనసంతా వర్క్ శారీస్ పైనే!




మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన మోడల్స్, వినూత్న డిజైన్లతో రూపొందించిన నయా శారీస్ నెల్లూరు ట్రంకురోడ్డులోని శోభ టెక్స్‌టైల్ షోరూంలో లభిస్తున్నాయి. మహిళల మనసు దోచుకొనే విధంగా ఇక్కడ చీరలు వున్నాయి. వివిధ కంపెనీలకు చెందిన బ్లాక్ వర్క్ శారీ, స్ప్రింగ్ వర్క్ శారీ, మణి వర్క్ శారీస్ వివిధ రంగులలో ఇక్కడ దొరుకుతున్నాయి. సాంప్రదాయబద్దంగా వుండే చీరలంటే మహిళలకు మక్కువ. మార్కెట్లోకి కొత్త మోడల్స్ వచ్చాయంటే వాటిని కొనుగోలు చేసేందుకు ఆరాటపడుతుంటారు. తమ స్థాయికి తక్కువ కాకుండా చీరలను ఎక్కువమంది మహిళలు కొనుగోలు చేస్తుంటారు. ఒకప్పుడు చీరలలో పట్టు చీరలకు ఎంతో ప్రాముఖ్యత వుండేది. ప్రస్తుతం మార్కెట్‌లో పట్టు చీరలకన్నా వర్క్ శారీస్‌పై మహిళలు మక్కువ చూపుతున్నారు. వివాహ, శుభ కార్యాలలో మహిళలు వర్క్ శారీస్‌ను కట్టుకుంటున్నారు. ఈ చీరలపై డిజైన్ చేసి రకరకాల రాళ్లు అతికిస్తారు. మహిళల్లో విపరీతమైన క్రేజ్ వుండే చీరలలో స్టోన్ వర్క్, త్రెడ్‌వర్క్, కళాంజలి వర్క్ ప్రాముఖ్యత సంపాదించుకొన్నాయి. ఇక్కడ విక్రయించే వర్క్ శారీస్ కలకత్తా, ముంబాయి, బెంగుళూరు తదితర ప్రధాన నగరాలలో తయారు చేస్తారు. ఈ చీరలన్నీ కూడా 500 నుంచి 5వేల రూపాయల వరకు ధర పలుకుతున్నాయి. అన్నివర్గాల మహిళలకు అందుబాటులో ధరలు వుండడంతో మహిళలు ఈ చీరలను కొనేస్తున్నారు. కొందరు మహిళలు సాదా చీరలను కొనుగోలు చేసి ఇళ్ల వద్ద శారీస్‌పై వర్క్ చేస్తున్నారు. తీరికలేని మహిళలు మాత్రం మార్కెట్‌లోకి వస్తున్న వర్క్ శారీస్‌పై డిజైన్లు చూసి తమకిష్టమైనవి కొనుగోలు చేస్తున్నారు.





రెడీమేడ్ బర్త్‌డే!


ఫంక్షన్లు, పార్టీలు ఇప్పుడు నిత్యకృత్యం. తమ స్టేటస్‌ను పదిమందికి తెలిపేందుకు, పలువురు తమ గురించి గొప్పగా చెప్పుకొనేందుకు కొందరు పెద్ద పెద్ద పార్టీలను, గ్రాండ్‌గా ఫంక్షన్‌లను జరుపుతుంటారు. చిన్న చిన్న కార్యక్రమాలకు హడావిడి చేసి పెద్ద పెద్ద కళ్యాణ మండపాలు బుక్‌చేసి, అందులో కళ్లు చెదిరే డెకరేషన్‌తో, వీనుల విందైన సంగీతంతో పాటు షడ్రషోపేతమైన భోజనాన్ని అతిథులకు వడ్డించడం ఒక ఫ్యాషన్‌గా మారింది. కుటుంబ సభ్యులతో, దగ్గరి బంధువుల నడుమ జరుపుకోవాల్సిన ఫంక్షన్లు సైతం నేడు ఆడంబరంగా, అట్టహాసంగా చేసుకొనేందుకే జనం మొగ్గు చూపుతున్నారు. మారిన పరిస్థితులు, పాశ్చాత్య పోకడలు, ఆర్థిక స్థితిగతులు ఇలాంటి ఫంక్షన్లు, పార్టీలపై ప్రభావం చూపుతున్నాయి. గతంలో పెళ్లి రోజు పండుగను, పుట్టినరోజు పండుగలను అమ్మానాన్నలు, తోబుట్టువులు, దగ్గరి బంధువులతో జరుపుకొనేవారు. రోజులు మారాయి. అప్పుడే పుట్టిన పాపాయి నుంచి పెద్దల వరకు అందరూ తమ తమ పుట్టిన రోజులను, మ్యారేజ్ డేలను ఆహా... ఓహో అనే రీతిలో జరుపుకొనేందుకు ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా పిల్లల బర్త్‌డే పార్టీలను పెద్ద ఎత్తున దబ్బులు వెచ్చించి చేసేందుకు తల్లిదండ్రులు వెనుకాడడం లేదు. పెళ్లిళ్లకు అచ్చు వేసినట్లు బర్త్‌డే ఫంక్షన్లకు ఆహ్వాన పత్రికలు ముద్రించడం, ఫ్లెక్స్ బోర్డులు ఏర్పాటు చేసుకోవడం వరకు పోతున్నారంటే ఈ బర్త్‌డే పార్టీలు ఎంత వేడుకగా జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. బర్త్‌డే పార్టీల కోసం మార్కెట్‌లో ప్రత్యేకంగా అవసరమైన వస్తువులు అందుబాటులో వున్నాయి. బర్త్‌డే వేడుకల్లో ప్రధానమైన కేకు నుంచి కట్ చేసే నైఫ్, వెలిగించే క్యాండిల్స్ ఎన్నో వెరైటీలు దొరుకుతున్న విషయం తెలిసిందే. కోరిన విధంగా, నచ్చిన మోడల్‌లో కేకులు తయారు చేసేందుకు బేకరీలు సిద్ధంగా వుంటే, సాదాసీదా క్యాండిల్స్ స్థానంలో మ్యూజికల్ క్యాండిల్స్ చోటు చేసుకొన్నాయి. బర్త్ డేల కోసం ప్రత్యేకంగా అలంకరించేందుకు డెకరేషన్ వస్తువులు, పేలిస్తే తళుకుల్లా రాలేందుకు బర్త్‌డే బాంబ్స్, స్ప్రేలు రెడీగా వున్నాయి. నలభై రూపాయల నుంచి నాలుగు వందల రూపాయలకు పైగా ధరల్లో ఐసోట కేక్స్ వద్ద గల మహతి గిఫ్ట్ ప్యారడైజ్‌లో ఇవి దొరుకుతున్నాయి.



నెల్లూరులో అత్యద్భుత కళ్యాణ మండపం 'స్వర్ణ వేదిక' A/c



పెళ్లి... పెళ్లంటే తప్పెట్లు... తాళాలు... తలంబ్రాలు...మూడే ముళ్లు... ఏడే అడుగులు మొత్తం కలిసి నూరేళ్లని ఓ సినీ కవి చెప్పారు. పెళ్లికి అంత విశిష్టత వుంది. జీవితంలోని మధుర క్షణాలన్నీ పోగు చేసుకొనే అరుదైన సన్నివేశం... పెళ్లి. అటువంటి పెళ్లిని ఘనంగా జరుపుకొనేందుకు ప్రతి ఒక్కరూ ఉత్సాహపడతారు. పెద్ద మొత్తంలో డబ్బులు వెచ్చించి పెళ్లి జరిపాలనుకొన్నా కళ్యాణ మండపాలు అనువుగా వుండేవి దొరకక అమ్మాయి తల్లిదండ్రులు ఇబ్బంది పడుతుంటారు. ఈ ఇబ్బందుల నుంచి సింహపురీయులను గట్టెక్కించను నెల్లూరు నగరంలో మాగుంట విగ్రహం వద్ద జిల్లా పోలీసు కార్యాలయం రోడ్డులో నూతనంగా నిర్మితమైన స్వర్ణవేదిక ఎసి కళ్యాణ మండపం అందంగా, అద్భుతంగా అన్ని సౌకర్యాలతో కమనీయ కళ్యాణ వేదికగా రూపు దిద్దుకొంది. అందరూ రాకపోకలు సాగించేలా, నగర నడిబొడ్డులో నిర్మించిన స్వర్ణవేదిక పేరుకు తగ్గట్లే తన ప్రత్యేకతను చాటుకొంటుంది. విశాలమైన హాల్ చూడ గానే ఆకట్టుకొనేలా వుంది. ఖరీదైన మార్బుల్ ఫ్లోరింగ్, అంతకంటే ఖరీదైన డిజైన్లతో అందంగా తీర్చిదిద్దిన రూఫ్, కాంతులు విరజిమ్మే షాండిలీయర్స్, సెంట్రల్ ఎసితో పాటు హాల్ అందాన్ని మరింత ఇనుమడింప జేసేలా, సౌకర్యంగా వుండే కుషన్ ఛేర్స్, ఫ్యాన్లు స్వర్ణవేదికను స్వర్ణ కాంతుల మయం చేస్తున్నాయి. నగిషీలు చెక్కిన టేకు తలుపులు, వివిధరకాల డిజైన్లు చేసిన పెద్ద పెద్ద అద్దాల తలుపులు చూపరులను కట్టిపడేస్తాయి. మామూలుగా డైనింగ్ హాల్ అంటే ఏ కళ్యాణ మండపంలోనూ పెద్దగా హంగులు వుండవు. డైనింగ్ హాల్‌కు పెద్ద మొత్తం వెచ్చించి అందంగా తీర్చిదిద్దడం ఎందుకనుకుంటారు. దీనికి భిన్నంగా ఎక్కడాలేని విధంగా స్వర్ణవేదికలో డైనింగ్ హాల్ సర్వాంగసుందరంగా, కళ్యాణ వేదికను తలపించేలా వుంటుంది. మిరుమిట్లు గొలిపే లైటింగ్, ఫ్యాన్లతో పాటు డైనింగ్ హాల్ మొత్తం ఎసినే. పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెకు వారి బంధువులకు నాలుగు ఎసి గదులు, మూడు నాన్ ఎసి గదులు వున్నాయి. ఇవిగాకుండా కళ్యాణ మండపానికి అనుబంధంగా గెస్ట్‌హౌస్ నెలకొల్పారు. పెళ్లి కుమారునికి విడిది కోసం రెండు ఎసి గదులతో, ఖరీదైన ఫర్నిచర్‌తో దీనిని నిర్మించారు. గెస్ట్‌హౌస్ కళ్యాణ మండపానికి అనుబంధంగా వుండడం స్వర్ణవేదికలో తప్ప మరెక్కడా లేదని రాజాస్ స్వర్ణవేదిక అధినేతలు రాజా శ్రీనివాసరావు, రాజా మల్లికార్జునరావు, రాజా హజరత్‌బాబు, చందలూరి రాజశేఖర్, నూకల శేషయ్యగుప్త గారలు చెబుతున్నారు. అందరికీ అనువుగా వుండేలా ఏడువేల చదరపు అడుగులతో దీనిని నిర్మించారు. పార్కింగ్ సదుపాయం, విశాలమైన, అనువైన వంటగది ఇక్కడ వుంది. అతి సుందరంగా రూపుదిద్దుకొన్న స్వర్ణవేదికలో జరిగిన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ముగ్ధులై అద్భుతంగా కళ్యాణ మందిరాన్ని నిర్మించిన యజమానులను అభినందించారు.





శ్రీనివాసరావును ప్రశంసిస్తున్న ముఖ్యమంత్రి



ముఖ్యమంత్రిని సన్మానిస్తున్న నూకల శేషయ్య గుప్త



డైనింగ్ హాల్



గెస్ట్ హౌస్

వారఫలాలు

శే॥ 23-6-2007 నుంచి 29-6-2007 వరకు రవి, బుధులు మిథునంలో; శని, శుక్రులు కర్కాటకంలో; కుజుడు మేషంలో; గురువు వృశ్చికంలో; రాహువు కుంభంలో; కేతువు సింహంలో; కన్య, తుల, వృశ్చిక రాశుల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

24, 27, 28, 29 తేదీల్లో తెల్ల వారు జామున 3 నుంచి 4 గంటల మధ్య వృషభలగ్నంలో గృహప్రవేశము నకు శుభముహూర్తాలున్నాయి.

జూన్ తిథులు
నిజ జ్యేష్ఠ శుద్ధ

23 శని	అష్టమి	ఉ.7.43గం.ల	వ
24 ఆది	నవమి	ఉ.10.09గం.ల	వ
25 సోమ	దశమి	మ.12.35గం.ల	వ
26 మంగళ	ఏకాదశి	మ.2.48గం.ల	వ
27 బుధ	ద్వాదశి	సా.4.37గం.ల	వ
28 గురు	త్రయోదశి	సా.5.58గం.ల	వ
29 శుక్ర	చతుర్థశి	రా.6.48గం.ల	వ

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com



మేషం
(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఆసనం, గుహ్య ప్రదేశాలకు సంబంధించిన అనారోగ్య బాధ వుంటుంది. గృహోపకరణాలు కొంటారు. సోదరుల నుంచి సాయమందుతుంది. ఆకస్మిక ధనాదాయం. కుటుంబంలో అన్యోన్యత పెరుగుతుంది. సంతానవృద్ధి. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కలిసి వస్తుంది. ఉద్యోగులకు కోరిన చోటికి మార్పులు. గృహిణులకు కొంత హాయిగా వుంటుంది. విద్యార్థులు చక్కగా చదువుకొంటారు. వాతావరణంలో ఇబ్బంది వుంటుంది.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

సోదరులతో మనస్పర్థలు. ఋణదాతల ఒత్తిడి వుంటుంది. కడుపు, జీర్ణకోశ బాధలుంటాయి. కళత్ర సంబంధం బాగుంటుంది. ధనాదాయానికి లోటు వుండదు. బంధుమిత్రుల రాక చికాకునిస్తుంది. మాతృమూలక ధనాదాయం. వ్యాపారులు చక్కగా లాభపడతారు. కోర్టు కేసులు క్రుంగదీస్తాయి. పోటీలు తగ్గుముఖం పడతాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. ఉద్యోగులకు, విద్యార్థులకు మంచికాలం. గృహిణులకు బాగుండదు.



మిథునం
(మృగశీర్ష 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

కళత్రంతో గొడవలు తగ్గుముఖం పడతాయి. గృహోపకరణాలు రిపేరుకు వస్తాయి. సంఘ సేవలో వున్న వారికి మంచి రోజులు. కుటుంబంలో కలతలు మాయమవుతాయి. ధనాదాయం చక్కగా వుంటుంది. వ్యాపారులు లాభపడతారు. వృత్తిలోని వారికి లాభాలుంటాయి. ఉద్యోగులు అధికారులతో జాగ్రత్తగా మెలగాలి. గృహిణులకు ఇరుగు పొరుగు వారితో వాగ్వాదాలుంటాయి. విద్యార్థులకు బాగుంటుంది.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

శరీరారోగ్యం ఆందోళనకు దారితీస్తుంది. విశ్రాంతి ముఖ్యం. అగ్ని ప్రమాదాలుంటాయి. సంతానంతో అభిప్రాయ భేదాలుంటాయి. మిగిలిన కుటుంబ సభ్యులతో బాగుంటుంది. అనవసరపు ఖర్చు భారం ఈ వారంలో తెలుస్తుంది. ఋణదాతల ఒత్తిడి వుంటుంది. వృత్తిలోని వారికి కొంతమేలు. ఉద్యోగులు అధికారులతో జాగ్రత్తగా మెలగాలి. గృహిణులు గర్భాశయ వ్యాధులతో బాధపడతారు. విద్యార్థులు దారి తప్పుతారు.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

కంటి, వాతపు బాధలుంటాయి. ప్రతి పనీ అతికష్టం మీద జరుగుతుంది. కుటుంబ సభ్యుల మధ్య సహకార లోపం. ఖర్చు అతిగా వుంటుంది. పిల్లలకై ఎక్కువ ఖర్చు చేయవలసి వుంటుంది. వ్యాపారులు ఈ వారాన్ని గడ్డుకాలంగా తలచాలి. బాకీలు వసూలు కావు. వృత్తిలోని వారికి శ్రమ ఎక్కువగా వుంటుంది. రాజకీయులు ఆచితూచి అడుగేయాలి. ఉద్యోగులు అధికారులతో జాగ్రత్తగా వుండాలి. విద్యార్థులు కష్టపడాలి.




కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

పైత్య ప్రకోప అవకాశాలున్నాయి. నూతన మిత్రులు కలుస్తారు. రుణాలు అందుతాయి. స్థిరాస్తులు అమ్ముతారు. కొత్తగా ధనాదాయ మార్గాన్ని వెదుకుతారు. వ్యాపారులు లాభార్జన చేస్తారు. వస్త్రం, పప్పు దినుసుల వ్యాపారులు లాభపడతారు. వృత్తిలోని వారు రాణిస్తారు. ఉద్యోగాన్వేషణలో వున్న వారికి మంచి సమయం. గృహిణులు హాయిగా కాలం గడుపుతారు. విద్యార్థులు శ్రమకు తగ్గ ఫలితాన్ని పొందుతారు.



తుల
(చిత్త 3,4 పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

కుటుంబంలో అన్యోన్యతా సుఖ సంతోషాలుంటాయి. బంధుమిత్రుల కలయిక ఆనందాన్నిస్తుంది. కళత్ర సంబంధాలు బాగుంటాయి. ఇరుగుపొరుగు వారు సహాయ సహకారాలందిస్తారు. ధనాదాయం బాగుంటుంది. సోదరుల మూలంగా ఖర్చు వుంటుంది. స్పెక్యులేషన్ లాభిస్తుంది. వ్యాపారులకు శుభారంభం. వృత్తిలోని వారు, రాజకీయులు, కళాకారులు లాభపడతారు. ఉద్యోగులు, విద్యార్థులకు బాగుంటుంది.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

గ్యాస్ట్రిక్, కంటి జబ్బులు బాధిస్తాయి. ప్రయాణాల్లో అధిక అలసట వుంటుంది. ధన వ్యయం అధికం. బంధుమిత్రుల రాక ఖర్చును సూచిస్తుంది. గృహోపకరణాలు కొంటారు. కుటుంబ సభ్యులకు చిన్న చిన్న స్పర్థలుంటాయి. వ్యాపారులకు ఈ వారం కొంతమేలు. అధిక శ్రమ అని తోచినా దానికి తగ్గ ఆదాయంతో వృత్తిలోని వారు తృప్తి చెందుతారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి అనువైనకాలం. గృహిణులూ విద్యార్థులకు బాగుంటుంది.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వపాదం)

నిద్రలేమి, గొంతునొప్పి, జీర్ణకోశ వ్యాధుల బాధ వుంటుంది. భార్యాభర్తల సంబంధం బాగుంటుంది. కుటుంబంలో చిన్న చిన్న సమస్యలుంటాయి. ఖర్చులెక్కువ. ఉద్యోగులకు గడ్డుకాలం. అనవసరపు నిందలుంటాయి. వ్యాపారులకు పోటీ వల్ల లాభాలు తగ్గుతాయి. గృహిణులు, ఇతరులకు సరైన అవగాహన లేనందువల్ల ఇబ్బందులు పడతారు. విద్యార్థులకు ఫలితశూన్యత బాధ వుంటుంది.




మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

వాతావరణంలో మార్పుల వల్ల చిన్న చిన్న జబ్బులు బాధిస్తాయి. బంధుమిత్రుల సాయం అందుతుంది. కళత్ర సంబంధం చక్కగా వుండి నూతనోత్సాహాన్ని పొందుతారు. ఆర్థిక విషయంలో ఇబ్బంది వుంటుంది. ఋణ దాతల ఒత్తిడి వుంటుంది. వ్యాపారులకు చక్కనికాలం. ఉద్యోగులకు బాగుండదు. సమస్యలు ఇంకా సాగుతూ వుంటాయి. న్యాయ సమ్మతమైన రాబడికి అడ్డు వుంటుంది. గృహిణులు, విద్యార్థులకు బాగుంటుంది.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

నరాలకు సంబంధించిన అనారోగ్యం వుంటుంది. కుటుంబ సభ్యులు చక్కగా ప్రవర్తిస్తారు. కళత్ర ప్రవర్తన మానసిక శాంతినిస్తుంది. పిల్లల మూలంగా సుఖసంతోషాలుంటాయి. ధనాదాయ లోపం వుంటుంది. వ్యాపారులకు లాభావకాశాలను సరిచేసుకొంటారు. ఉద్యోగులు లాభపడతారు. ఇరుగుపొరుగు వారితో సత్సంబంధాలు నెలకొని గృహిణులు సుఖిస్తారు. పరిశోధనల్లో పాల్గొనే విద్యార్థులకు బాగుంటుంది.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

మానసిక ఆందోళన నుంచి విముక్తి లభిస్తుంది. బంధువుల సమాగమం కొంత ఊరటనిస్తుంది. చిన్న పిల్లల కోసం చింతిస్తారు. కుటుంబంలో చిన్న చిన్న సమస్యలుంటాయి. ఆర్థిక రంగంలో ఏ లోపం వుండదు. ఆర్థిక లావాదేవీలు లాభాన్నిస్తాయి. వ్యాపారులకు ముందు చూపు తక్కువ. వృత్తిలోని వారికి అంతంత మాత్రమే. ఉద్యోగులకు కొంతమేలు. గృహిణులకు చికాకు, విసుగు. విద్యార్థులకు శ్రమకు తగ్గ ఫలితం వుంటుంది.

ద్వారం, ద్వారం అభిముఖంతో దృష్టి దోషం!

డా॥త్రివేణి మల్కాజ్‌గిరి

★ అపార్టుమెంటులో మా యింటి ద్వారానికెదురుగా మరొక యింటి ద్వారం వస్తున్నది?

మీ యింటి సింహద్వారానికి ఎదురింటి ద్వారం సమస్థానంలో రావడం 'దృష్టి' దోషాన్ని కలిగిస్తుంది. సమస్యల బాణాలు సైతం ఇద్దర్నీ వేధిస్తాయి. అందువల్ల మీరు ద్వారాన్ని ఆరు అంగుళాలు జరపడం మంచిది.

పి.అరుణ కూకట్‌పల్లి

★ ఈశాన్యంలోనే బావులు ఎందుకుండాలి?

నైరుతి వాయువులు దక్షిణ ఆగ్నేయం, పడమర వాయువ్యం, తూర్పు, ఉత్తరాల గుండా ఈశాన్యం వైపు ప్రయాణిస్తాయి. అంచేత బావుల్లోని విష వాయువులు ఇంట్లోకి రానీయకుండా అటువైపు నెట్టి వేయబడతాయి. ఇది శాస్త్రీయ విశ్లేషణ.

టి.నరసింహారెడ్డి సికింద్రాబాద్

★ అనారోగ్యానికీ వాస్తుకూ సంబంధం వుందా? ఎన్ని ఇళ్లు మారినా ఆరోగ్యం బాగుండటం లేదు?

అనారోగ్యం పదలి పెట్టకపోతే ఇంటి వాస్తు శత్రుగ్రహ సంచారాన్ని గురించి తెలుసుకొని జాగ్రత్త పడాలి.

డి.అనుపమారాణి గుంటూరు

★ సెప్టిక్ ట్యాంకు ఫలానా చోట వుండకూడదు తీసివేయమంటారు కదా? క్లీన్ చేస్తే సరిపోతుందా?

ట్యాంకు నాలుగు గోడలూ తీసివేసి ఇసుకతో పూడ్చివేయడం సరైన పద్ధతి.

డా॥కులకర్ణి చెన్నై

★ 'ప్రవాసోభృత్యజో' శ్లోకంలో సింహ ద్వార వేధను గురించి చెప్పారు?

సమరాంగణం అనే ప్రాచీన వాస్తు శాస్త్ర గ్రంథంలో ఈ శ్లోకం వుంది. గృహ ద్వారానికి, ఎదుటి స్థలం 'గృహం' ద్వారం కోణం 'ద్వార వేధ'ను కలుగజేస్తాయని ఈ శ్లోకం వివరిస్తున్నది.

వై.ప్రవల్లిక సికింద్రాబాద్

★ వాస్తు గోళాలను గురించి హైదరాబాద్ ప్రాంతంలో విపరీతంగా ప్రచారం జరుగుతోంది?

వాస్తు ప్రాచీన శాస్త్రాల్లో వాస్తు యంత్రాల శక్తిని గురించి చెప్పారు కాని ఈ గోళాల ప్రస్తావన లేదు. వాటిని గురించి మరిచిపోండి. తలలు బొప్పి కడతాయి.

ఎస్.శ్రీధర్‌రెడ్డి నెల్లూరు

★ విజ్ఞానం పెరిగే కొద్దీ ఛాందసాలు బాగా పెరిగిపోతున్నాయి. వాస్తులో కూడా అలాంటివి వున్నాయా?

అమ్మ, అయ్యా, భగవాన్‌లు పెరిగి పూనకాలు పెరుగుతున్నట్లే వాస్తులోనూ చాలా ఛాందసాలున్నాయి.

ఎ.శ్రీధర్‌రెడ్డి హైదరాబాద్

★ ఈ ఇల్లు కొన్న తర్వాత ఏ రోజూ సుఖపడింది లేదు. తల పగిలిపోతోంది?

మీ ప్లాను ప్రకారం వాయువ్యం సెప్టిక్ ట్యాంకు వెంటనే నిర్మూలించండి. ఉత్తర వాయువ్యం గేటు తీసివేసి, ఈశాన్యం గేటు తెరవండి. పరిస్థితులు చక్కబడుతాయి.

డా॥సుప్రియజనార్దన్ విజయవాడ

★ మా వారు సైకియాట్రిస్ట్, నేను డాక్టర్ని. మా పెద్దాడ్ని ఏ మాత్రం మార్చలేక పోతున్నాం?

అబ్బాయి జాతకం ప్రకారం పగడం కుడి చిటికెన వ్రేలికి, ముత్యం వుంగరం వ్రేలికి ధరింపజేయండి. మానవులకు సాధ్యం కాని కొన్ని పనులు భగవదేచ్ఛ వల్ల నెరవేరుతాయి.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 6532337
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

కవిత

నిగ్గు తేల్చండి

చండ ప్రచండ మార్తాండ మండలం ఇంకా ప్రజ్వలించక ముందే
ఆంధ్రప్రదేశమంతా ధరల వరవడితో ఉరవడితో ప్రజ్వలిస్తుంది
ఓ ప్రక్క ఎండల తాకిడి – మరో ప్రక్క అధిక ధరల
హిమానీ నివిడం రెక్కాడితే డొక్కాడని సామాన్యుణ్ణి
అటు అందలాలకు ఎక్కలేక – ఇటు అధఃపతనానికి అణగారలేక
అప్పుల ఊబిలో కూరుకపోతున్న మధ్యతరగతి మహనీయుణ్ణి
అతలాకుతలం చేస్తున్నాయి – ఓట్ల ప్రభంజనంతో
సీట్లనెక్కిన ప్రభుత్వం తమ గెలుపుకు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడ్డ మలుపుకు
తమ ప్రతిభా పాటవాలే కారణం అనుకొంటే అది కేవలం ఆత్మవంచనే అవుతుంది

కారణం పాత ప్రభుత్వంపై ప్రజలకు ఏర్పడిన రోతే
కక్షలు కార్పణ్యాలు పెదవుల వరకే చాటుకొంటూ
పదవీ వ్యామోహాలకు బానిసలై అవసరం అనుకొంటే
తమ అపోజిషన్ అభ్యర్థితోనైనా లాలూచీపడి
ధనాశ ఎరజూపి ఓట్ల బ్యాంకును కొల్లగొడదామనుకొంటున్నారు
ఇది ప్రజా ప్రభుత్వమా దోపిడీ రాజ్యమా?
పార్టీల వాళ్లు సిద్ధాంతాలు రాద్ధాంతాలు అంటూ ఉపన్యాసమివ్వడమే కాని
అవసరమనుకొంటే దొంగలు దొంగలు ఊళ్లు పంచుకొన్నట్లు
సిద్ధాంతాలను శ్మశాన వాటికకు పంపేసి యథేచ్ఛగా
ఓట్ల దోపిడీకి సిద్ధమవుతున్నారు. ప్రజల్ని అమాయకుల్ని చేసి
అటు పాలనా యంత్రాంగం – ఇటు ప్రతిపక్షాలు
తమ వైఖరికి – వైనానికి తిలోదకాలు ఇచ్చి
పదవీ వ్యామోహానికి దాసాను దాసులవుతున్నారు.

– టి.కృష్ణమాచారి, నెల్లూరు.

ఉద్యోగులను కోటీశ్వరులను చేస్తున్న వాణిజ్య పన్నుల శాఖ!

రవాణాశాఖ, ఎక్సైజ్ శాఖల తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూర్చేది వాణిజ్య పన్నుల శాఖ. ఈ శాఖ నుంచి ప్రతి సంవత్సరం వివిధ పన్నుల కింద కోట్ల రూపాయలు వసూలవుతున్నాయి. పన్నుల రూపంలో వసూలు చేస్తున్న నగదులో కొంతభాగం అధికారులు మామూళ్ల రూపంలో నొక్కేస్తుంటారు. వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగం దొరికితే చాలు, లక్షలాది రూపాయలు సంపాదించుకోవచ్చన్న ధీమా అధికారులలో వుంది. ఈ శాఖలో పనిచేసే అటెండర్ నుంచి ఉన్నత స్థాయి అధికారి వరకు తక్కువ కాలంలో అక్రమ మార్గంలో లక్షలు గడిస్తున్నారు. నెల్లూరు నగరంలోని ఆర్.ఆర్.వీధిలో వున్న ఈ శాఖ కార్యాలయం పరిధిలో నెల్లూరు, ప్రకాశం జిల్లాలు వస్తాయి. ఈ జిల్లాల్లో ఈ శాఖ కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, ఐదుగురు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తున్నారు.

ఈ రెండు జిల్లాల్లో వ్యాపారాలు నిర్వహించే సంస్థల నుంచి పన్నులు వసూలు చేయడం, ధరలను నియంత్రించడం వంటి కార్యకలాపాలు నిర్వహించాల్సి వుంటుంది. అయితే వాణిజ్య పన్నుల శాఖ అధికారులు వ్యాపార సంస్థలను తనిఖీ చేయడం ఏనాడో మరిచిపోయారు. కేవలం అక్రమార్జనకే ప్రాధాన్యతనిస్తూ నిబంధనలకు తిలోదకాలిచ్చేశారు. వ్యాపార సంస్థల నిర్వాహకులకు తప్ప ఈ కార్యాలయంలో ప్రజలకు సంబంధాలుండవు. నగరంలో పేరుగాంచిన వస్త్ర దుకాణాలు, ఆటోమొబైల్స్ కంపెనీలు, ఆయిల్ మిల్స్, సెల్‌ఫోన్ దుకాణాలు, ప్రొవిజన్స్ అండ్ ఫ్యాన్సీ దుకాణాలు లెక్కలేనన్ని వున్నాయి.

పై షాపులతో పాటు వివిధ రకాల వస్తువులు విక్రయించే షాపులన్నీ కూడా విక్రయించిన ప్రతి వస్తువుకు వినియోగదారుడి నుంచి ట్యాక్స్ వసూలు చేస్తాయి. ఇందుకు సంబంధించిన బిల్లు మాత్రం ఇవ్వరు. మెడికల్ షాపులలో అసలు బిల్లు ఇవ్వడం మర్చిపోయారు. విక్రయించిన కొన్నివస్తువులకు మాత్రం వ్యాపార సంస్థల ప్రతినిధులే బిల్లులు రాసుకుంటారు. స్టాకును అసలు చూపించరు. వ్యాట్ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత వినియోగదారులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలన్న నిబంధన వుంది. అయితే ఇది ఎక్కడా జిల్లాలో అమలు కావడం లేదు. ఎమ్మార్పీ ధరలకు వస్తువులు విక్రయిస్తున్నారా లేదా అన్ని వస్తువులకు బిల్లులు ఇస్తున్నారా అనే విషయాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పరిశీలించాల్సి వుంది. అదేవిధంగా ఏదైనా షాపును ప్రారంభించాలంటే వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా నమోదు చేసుకుని దృవీకరణ పత్రం పొందాల్సి వుంటుంది. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే దరఖాస్తులను పరిశీలించకుండానే దృవీకరణ పత్రం మంజూరు చేస్తున్నారు. ఒక్కో రిజిస్ట్రేషన్‌కు వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు సిబ్బంది వసూలు చేసుకొంటున్నారు. దీపావళి పండుగ సమయంలో వీరి అక్రమ సంపాదనకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్న టపాసుల దుకాణాలపై పడి వ్యాపారస్తులను బిల్లులు చూపాలని బెదరించి మరీ వసూలు చేస్తుంటారు.



పనిచేసే ఉద్యోగులను కోటీశ్వరులను చేస్తున్న నెల్లూరు వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం.

నగరంలో పేరుగాంచిన వివిధ రకాల దుకాణ యజమానుల నుంచి లక్ష రూపాయల వరకు ప్రతినెలా వీరికి అందుతుంటాయి. ఇవిగాకుండా చిన్న చిన్న దుకాణాల నుంచి నెలకు 50వేల రూపాయలు మామూళ్ల రూపంలో అందుతాయి. మామూళ్ల రూపంలో అందిన సొమ్మును డిప్యూటీ కమిషనర్ 50 శాతం, మిగిలిన 50 శాతాన్ని కింది స్థాయి అధికారులు, సిబ్బంది బాటాలుగా పంచుకొంటారు.

ఈ శాఖ పనితీరును జిల్లాల్ పర్యవేక్షించడానికి ఉన్నతాధికారి ఎవరూ లేకపోవడంతో ఇక్కడ అధికారులు తమ ఇష్టారాజ్యంగా పరిపాలన సాగిస్తున్నారు. ఈ కార్యాలయంలో వ్యాపారులకు సంబంధించిన వసూలు చక్కదిద్దేందుకు కొంతమంది వ్యాపారులే దళారుల అవతారం ఎత్తారు. ఈ దళారుల ద్వారానే అధికారులు ప్రతినెలా మామూళ్లు వసూలు చేయించుకుంటారు.

ఆదివారం వస్తే చాలు, జాతీయ రహదారిపై జీపులో ప్రత్యక్షమవుతుంటారు. ఇతర ప్రాంతాల నుంచి వివిధ రకాల వస్తువులు తీసుకెళ్లే వాహనాలను నిలిపి తనిఖీ చేస్తుంటారు. అన్ని బిల్లులు సక్రమంగా వున్నప్పటికీ ఏదో ఒక కారణం చూపి లారీడ్రైవర్ల నుంచి మామూళ్లు వసూలు చేస్తారు. ఇదిలా వుండగా తడ చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహించేందుకు ఈ కార్యాలయంలోని వుద్యోగులు మరీ పోటీ పడుతుంటారు. ఎందుకంటే ఇక్కడ రోజువారీ సంపాదన వేలల్లో వుంటుంది. వాహనాల్లో ఎగుమ

కొరవ 14వ పేజీలో

సినిమా సమీక్ష
అల్లూరు రహీం

దుబాయ్ శీను లాంటి సరకు లేదు!

చిత్ర కథలో సత్తా లేకపోయినా స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులు సినిమా చూసేట్లు చేయడం కొందరు దర్శకులకే చెల్లు. గతంలో ఆనందం, వెంకీ, ఢీ చిత్రాలను తీసిన శీను వైట్ల, దుబాయ్ శీను చిత్రాన్ని ఇదే ఫార్ములాతో తీశాడు. చిత్ర ప్రథమార్థమంతా కామెడీ ట్రాకుతో నడుస్తుంది. గుడుంబా శంకర్, ఆట చిత్రాల్లో మాదిరి హీరోయిన్‌ను విలన్ ప్రేమిస్తుంటే హీరో వాడిని పనిగట్టుకొని వూల్‌ని చేస్తూ ప్రేక్షకులను నవ్విస్తుంటాడు. గత చిత్రాల్లో మాదిరి 'రిఫ్‌రాఫ్' క్యారక్టర్‌ను దుబాయ్ శీనులోనూ రవితేజ పోషించాడు. ఈ అతి ధోరణిని ప్రేక్షకులు అన్ని వేళలా మెచ్చరని ఆయన తెలుసుకొంటే మంచిది. లేకుంటే దెబ్బతింటాడు. చిత్రంలో సాహితి, హరిరామ జోగయ్య శాస్త్రి వ్రాసిన ఒక పాటకు కర్ణపేయమైన సంగీతాన్ని సంగీత దర్శకుడు మణిశర్మ సమకూర్చలేక పోయాడు. దీన్ని గ్రహించి కాబోలు దర్శకుడు ప్రతి పాటలోనూ 'నయనతార' అందాల ప్రదర్శనకు పూనుకొన్నాడు. కన్యారాశి చరణంతో సాగే పాటలో నయనతార వీపు, పొట్టపై చిరుమడతలు కూడా కెమెరామెన్ భరణీ - కె.భరణ్ వదలలేదు. కామెడీ బేస్‌గా చిత్రాన్ని నడపాలని నిశ్చయించుకొన్న దర్శకుడు సునీల్, బ్రహ్మానందం, ఎవిఎస్, ఎమ్మెస్ నారాయణ, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, సురేఖావాణి, చివరికి విలన్ పాత్రధారి శాయాజీ షిండేలను దీని కోసం వినియోగించుకొన్నాడు. తెలుగు సినిమాల్లో 70 ఏళ్ల పైబడిన ఫ్లెర్‌స్టార్ స్మాలన్‌రాజు పాత్రను సీనియర్ నటులు కృష్ణ, చిరంజీవి, మోహన్‌బాబులను విమర్శించను దర్శకుడు సృష్టించినట్లుంది. ఇది బహుశా ఆయన చిరంజీవితో తీసిన 'అందరివాడు' చిత్రం ఫెయిల్ తాలూకు ప్రకోపం కాబోలు. చింతపల్లి రమణ వ్రాసిన మాటల్లో గాయం ఒక మధుర జ్ఞాపకం, చంపడానికైనా, చావడానికైనా దిల్ వుండాలి; వీడికట్టపై పుట్టగుర్తులా వున్నావు చెప్పుకోతగినవి. 'ఇది చాలా హాట్ గురూ' పదాన్ని ఈ చిత్రంలో పలుసార్లు పలికించడం ఆ పదం విలువ పోయింది. ఇటీవల వల్లభ చిత్రంలో హీరో శింబుకు పెదాలపై ముద్దులిచ్చిన నయనతార దుబాయ్ శీనులో రవితేజకు బుగ్గపై ముద్దు పెట్టే సన్నివేశాన్ని దర్శకుడు త్రిల్లింగ్‌గానే తీశాడు. చెప్పుకోతగ్గ చిత్రం కాకపోయినా కామెడీ, నయనతార అందాలను చూడను ప్రేక్షకులు ఈ చిత్రానికి వస్తుండడం దర్శకుని గొప్పతనంగానే చెప్పుకోవాలి.


దుబాయ్ శీను చిత్రంలో రవితేజ, నయనతార.

చిత్ర కథలోనికి వెళ్తే విశాఖపట్నానికి చెందిన శీనుకు చిన్ననాటి నుంచి దుబాయ్ వెళ్లి బాగా గడించాలని కోరిక. రామకృష్ణ (బ్రహ్మానందం) నేతృత్వంలో దుబాయ్ వెళ్లను ముంబాయి వెళ్లగా అక్కడ బ్రోకర్ నాగలింగం (వేణు మాధవ్) మోసగిస్తాడు. శీను బ్యాచ్ పట్నాయక్ (భగవాన్) సహకారంతో ఇండియా గేట్ వద్ద 'పావుబాజీ' అమ్మకాన్ని ఆరంభిస్తారు. ఈ సమయంలోనే తన సోదరుడు చక్రి (జెడి చక్రవర్తి)ని వెతుక్కొంటూ ముంబాయి వచ్చిన హీరోయిన్ మధుమతి (నయనతార) శీనుకు పరిచయం అవుతుంది. తొలుత సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌నని హీరోయిన్‌తో హీరో చెప్పుకొన్నా చివరికి వాస్తవం ఆమెకు తెలుస్తుంది. కాని శీనులోని మంచితనానికి ఆమె మనసిస్తుంది. ఈ సమయంలోనే పాత్రమిత్రుడు చక్రి (జెడి చక్రవర్తి), పూజ (నేహా) శీనుకు తారసపడతారు. వీరిద్దరూ తమకు తెలియకుండానే మాఫియాడాన్ జిన్నాభాయ్ (సుశాంత్‌సింగ్) కంపెనీలో పనిచేస్తుంటారు. శీనును వీరు దుబాయ్ పంపే ఏర్పాట్లలో వుండగా, చక్రి తన బాస్ మోస్ట్‌వాంటెండ్ క్రిమినల్ అని గుర్తించాడు. దీంతో జిన్నా చక్రి దంపతులను హతమారుస్తాడు. దీంతో పగతో రగిలిన శీను, జిన్నా మాఫియా సామ్రాజ్య అడ్డాగా మార్చుకొన్న హైదరాబాద్‌కు వస్తాడు. ఇక్కడ తన ప్రేయసి మధుమతి రేడియో జాకీగా పనిచేస్తుండడం, ఆమెను పెళ్లాడాలని మేనమామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబ్జి (శాయాజీ షిండే) టీజ్ చేస్తుండడాన్ని గమనించి ఆమెకు అండగా నిలుస్తాడు. ఈ సమయంలోనే ఓ పథకం ప్రకారం జిన్నాభాయ్ సోదరుడ్ని ఖాదిర్ సహకారంతో హతమారుస్తాడు. దీంతో రెచ్చిపోయిన జిన్నా తన సోదరుడ్ని చంపినవాడి పనిపట్టాలని హైదరాబాద్ శివార్లలోనే మకాం వేస్తాడు. డిసిపి దినేష్‌కుమార్ (భానుచందర్)ను బెదిరించను క్రేజున్న సినీ హీరో స్మాలన్ రాజు (ఎమ్మెస్ నారాయణ)ను కిడ్నాప్ చేస్తాడు. దుబాయ్

కొరవ 14వ పేజీలో

అందమైన అనుభవం

అందమైన నటి ఆసిన్‌కు తమిళంలో డిమాండ్ తగ్గక ముందే హిందీలో అవకాశాలు రావడంతో బిజీగా వుంది. కమల్ సరసన ఆమె దశావతారం చిత్రంలో నటించింది. ఈ చిత్రం విడుదల తర్వాతే తమిళ చిత్రాల్లో నటించేందుకు తన సమ్మతి తెలియజేస్తానని ఖరాఖండీగా చెప్పేసింది. ఈ విషయంపై కొంతమంది నిర్మాతలు వారి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆసిన్ మునుపటిలా



లేదంటున్నారు. దశావతారంలో కమల్ సరసన ఆసిన్ ఎంతో శ్రద్ధ తీసుకొని నటించింది. ఈ విషయమై మాట్లాడుతూ ఏ హీరోయిన్‌కు అయినా కమల్ సరసన నటించడం ఒక ప్రమోషన్, ఒక అందమైన అనుభవం అంటున్నది ఆసిన్. కమల్‌నా మజాకానా?



మధుశాలిని పనికిరాదట!

టీవిల్లో యాంకర్‌గా రాణించిన మధుశాలినికి వెండితెర అచ్చి రావడం లేదు. సంగీత దర్శకుడు శశిప్రీతమ్ తీసిన 'నా ప్రాణం కంటే ఎక్కువ' చిత్రంలో హీరోయిన్‌గా పరిచయమైన ఆమె, ఆ సినిమా ఫెయిల్ అవడంతో నిరాశకు గురైంది. ఇవివి సత్యనారాయణ తీసిన కితకితలు చిత్రం ఆమెను కాస్త నిలబెట్టింది. ఈ సినిమా తర్వాత ఎన్నో అవకాశాలు వస్తాయనుకొంది. ఈ మధ్య ఓ అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారిపోయింది. కృష్ణవంశీ తాను తీయనారంభించిన 'చందమామ' సినిమాలో ఓ హీరోయిన్‌గా ఆమెను ఎంపిక చేశాడు. దీంతో ఆమె ఎగిరి గంతేసింది. నాలుగైదు రోజులు షూటింగ్ తర్వాత కృష్ణవంశీకి ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ నచ్చలేదు. దీంతో ఆమెను సినిమా నుంచి తొలగించేశాడు. ఇది ఏ మాత్రం ఊహించని మధుశాలిని బిత్తర పోయింది. ఒక్కమాట మాట్లాడడం లేదు.

నమితకు డిమాండ్

. తెలుగులో అంత పేరు రాకపోయినా, తమిళంలో మాత్రం బాగా అవకాశాలు రావడంతో నమిత అక్కడ హీరోయిన్‌గా నిలదొక్కుకొంది. తమిళ చిత్ర పరిశ్రమలో అడుగు పెట్టినప్పటి నుంచి ఆమెకు సూపర్ స్టార్ విజయ్‌తో నటించాలన్న కోరిక వుండేదట. చాలాకాలం తర్వాత 'అళగియ తమిళ మగన్' చిత్రంలో విజయ్ సరసన నటించే అవకాశం నమితకు దక్కింది. ఈ చిత్రం



రాకముందు సెకండ్ హీరోయిన్‌గా చేయడానికి కూడా ఒప్పుకొన్న నమిత, విజయ్ చిత్రంలో అవకాశం వచ్చేసరికి తన పారితోషికాన్ని ఒక్కసారిగా బాగా పెంచేసింది. పారితోషికం పెంచినప్పటికీ ఆమె అవకాశాల వర్షంలో తడిసి ముద్దవుతుంది. భారీ అందాల ఆరబోతే నమితకున్న ఏకైక టాలెంట్ అని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదనుకొంటాం.



సదలని సిమ్రాన్ అందాలు

ముంబాయికు వెళ్లి పారిశ్రామిక వేత్తను పెళ్లాడి కొన్ని రోజులు చలన చిత్ర పరిశ్రమకు అందాల తార సిమ్రాన్ దూరంగా వుండింది. కాని రంగు పిచ్చి పట్టిన వాళ్లు ఊరకే వుండరుగా... పిల్లలు పుట్టాక మళ్లీ నటించేందుకు అంగీకరించింది. తనకు హిట్ జోడి అయిన బాల కృష్ణ సరసన ఒక్క మగాడులో నటిస్తోంది. ఈ చిత్రానికి వైవిఎస్ చౌదరి దర్శకుడు. ఈ చిత్రం షూటింగ్ గోదావరి తీరంలో జరుపుకొంటున్న సమయంలో ఎక్కువసేపు గోదావరి నది తీరంలో కూర్చొని గోదావరి నది అందాన్ని ఆస్వాదించిందట. ఎప్పుడు గ్యాప్ దొరికినా పరుగెత్తి తీరంలో కూర్చొనేదట. గోదావరి అందాలను గూర్చి సిమ్రాన్ తెగ పొగుడుతూ వుంటే స్నానపు సీన్‌లో తడిబట్టలతో ఆమెను చూసిన యూనిట్ సభ్యులు సదలని అందాలంటూ సర్టిఫికేట్ ఇవ్వడం విశేషం.

సిటీ కేబుల్ సూపర్ తంబోల

జిమ్మీకైతు

జమీన్‌రైతు, సిటీ కేబుల్ (ఎసిఎన్‌టివి ఛానల్)

సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు GEM ఛానల్‌లో సూపర్ తంబోల గేమ్ ప్రసారమౌతుంది!

ఫుల్ హౌస్‌కు బహుమతి
కలర్ టివి



మూడు 'రో'లకు మూడు బహుమతులు
'టాప్ రో' విజేతకు సెల్‌ఫోన్
'మిడిల్ రో' విజేతకు ఇన్‌స్టెంట్ వాటర్ హీటర్
'బాటమ్ రో' విజేతకు గిఫ్ట్ ఓచర్

ఈ గేమ్‌లో పాల్గొనడం చాలా సులభం. జమీన్‌రైతు వారపత్రికతో పాటుగా లభించే గేమ్ కూపన్ సేకరించండి. ప్రతి టిక్కెట్‌పైన సీరియల్ నంబరు, గేమ్ ఆడవలసిన తేది వుంటాయి. టివి ఛానల్‌లో యాంకర్ ప్రకటించే నంబర్లను మీ దగ్గరున్న టిక్కెట్‌లోని నంబర్లతో పోల్చుకోవాలి. ఆమె చెప్పిన నంబరు మీ టిక్కెట్‌లో వుంటే - పేనాతో గుర్తు పెట్టండి! ఇట్లా గుర్తు పెట్టిన నంబర్లు ఒక వరుసకు సరిపోతే - ఒక 'రో' పూర్తి అయినట్లు లెక్క; మొత్తం మూడు వరుసలలోని నంబర్లకు సరిపోతే, ఫుల్ హౌస్ గెల్చుకున్నట్లు లెక్క. 'రో' లేదా ఫుల్ హౌస్ పూర్తి కాగానే 2332399 నంబరుకు ఫోన్ చేసి, మీ టిక్కెట్ నంబరు చెప్పాలి. ఎవరు ముందుగా ఫోన్ చేస్తే వారికే బహుమతి. 'రో' లేదా ఫుల్ హౌస్ పూర్తికాక మునుపే ఫోన్ చేస్తే - కంప్యూటర్‌లో ఆ విషయం తెలిసిపోతుంది. తప్పుడు సమాచారం ఇచ్చిన టిక్కెట్లు బహుమతికి అనర్హమౌతాయి. అందువల్ల ఆ పొరపాటు చేయవద్దు. తతిమా వివరాలు టిక్కెట్ వెనుకవైపు వున్నాయి.


జమీన్‌రైతు వార పత్రికలో మాత్రమే తంబోల టిక్కెట్లు లభిస్తాయి.

అభినయం ముద్దు

అ అంటే అమలాపురం పాటతో ఆంధ్ర ప్రేక్షకుల మనసులు దోచిన నర్తకి అభినయశ్రీ. ఓ వైపు ఐటమ్ సాంగ్స్‌లో నర్తిస్తూనే ఆమె శ్రీకృష్ణ



2006, హంగామా, ఆదివారం ఆడవాళ్లకు సెలవు చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించింది. అయితే అభినయశ్రీకి తనను డ్యాన్సర్‌గా పిలవడం కంటే నటిగా పిలవడమే ఇష్టమట. ప్రస్తుతం టాస్ చిత్రం షూటింగ్‌లో ఆమె బిజీగా వుంది. ఈ యేడాది వైవిధ్యమైన పాత్రల్లో ప్రేక్షకులను అలరించాలని అభినయశ్రీ ఆకాంక్షిస్తుంది. అయితే ఐటమ్ సాంగ్‌లను మాత్రం వదలనంటుంది.



మనసు మాట వినడం లేదు

బాలీవుడ్‌లో వర్ధమాన తార గుల్‌పనగ్ అందమైన అమ్మాయే కాదు; మహాగడుసరి. ఏ మాత్రం హిపోక్రసి లేకుండా తన మనసులోని భావాలను వున్నదున్నట్లు చెప్పే డేరింగ్ గర్ల్. బాలీవుడ్‌లోని కొంతమంది హీరోలను చూస్తే నా మనసు ఆగదు. వాళ్లతో కలవాలనిపిస్తుంది. బాలీవుడ్‌లో నా గుండె వేగాన్ని పెంచిన నటులు చాలా మందే వున్నారు. వాళ్లెవరనేది బయట పెట్టను. ఎందుకంటే వాళ్లలో కొంతమంది వివాహితులు; మరికొందరు ఇప్పటికే ఎఫైర్లలో వున్నవాళ్లు. నిజం చెప్పాలంటే, బాలీవుడ్ లాంటి చోట ఓ వ్యక్తిని ఇష్టపడకుండా మనల్ని మనం అదుపులో వుంచుకోవడం కష్టం. కానీ నన్ను నేను అదుపు చేసుకుంటూ వుంటున్నానంటుంది గుల్.

రమ్య బిజీ... బిజీ...

తెలుగు చిత్రాల్లో దశాబ్దకాలం పాటు హీరోయిన్‌గా కొనసాగిన రమ్య, తెలుగుపై మమకారం వీడక అత్తగారి పాత్రలు కూడా పోషించింది. సన్ టీవిలో యాంకర్‌గా కనిపించింది. అయినా సంతృప్తి కల్గినట్లు లేదు. మలయాళ సినిమాల్లో నటించను ఒప్పుకొంది. ప్రస్తుతం మమ్ముట్టి సరసన ఓ చిత్రంలో నటిస్తుంది. గతంలో రమ్యకృష్ణ నటించిన తమిళ, మలయాళ చిత్రాలు విజయవంతమయ్యాయి. ప్రౌఢగా వున్న రమ్యకృష్ణ అందాలను మలయాళ ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు.



రాకేష్, శిల్పల కళ్యాణం... కమనీయం!



మూడు ముళ్లు... ఏడు అడుగులు కలిస్తే పెళ్లిసందడి. పెళ్లంటే బాజా భజంత్రీలు, మంగళవాయిద్యాలు, శుభమంత్రాలు, ఆశీర్వచనాలు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగిన వారిని ఒకరు తోడుగా, నీడగా నిండు నూరేళ్లు ఒకటి చేసే బంధం పెళ్లి. పెళ్లిని అత్యద్భుతంగా చేయాలని వధూవరుల తల్లిదండ్రులు తలపోస్తారు. అందులోనూ రెండు రాజకీయ కుటుంబాలు, గొప్ప కుటుంబ చరిత్ర వున్నవారు వియ్యమందితే ఇక ఆ పెళ్లి వేడుకలు ఎంత అట్టహాసంగా జరుగుతాయో చెప్పనవసరం లేదు.

అలాంటి వేడుకే తెలుగుదేశం పార్టీ నాయకులు, నెల్లూరు మార్కెటింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ మునుకూరు రవికుమార్‌రెడ్డి, సుహాసిని దంపతుల కుమార్తె సుగుణరాశి శిల్ప; పీలేరు మాజీ శాసనసభ్యులు జి.వి.చంద్రశేఖర్‌రెడ్డి మనువడు, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్, ఎమ్మెల్యేగా పనిచేసిన జి.వి.శ్రీనాథ్‌రెడ్డి కుమారుడు, ఉన్నత విద్యావంతుడు రాకేష్‌తో 17తేది నెల్లూరు టిటిడి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది. మునుకూరు రవికుమార్‌రెడ్డి కుటుంబం, జి.వి. శ్రీనాథ్‌రెడ్డి కుటుంబాలు రెండూ రాజకీయ నేపథ్యం కలిగినవి. మునుకూరు రవికుమార్‌రెడ్డి తండ్రి సుందరరామిరెడ్డి అప్పట్లోనే మద్రాస్ పచ్చియప్పాస్ కాలేజీలో బిఏ చేసి రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేస్తూ రాజీనామా చేసి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న దేశభక్తుడు. సుందరరామిరెడ్డి గారికి ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు. అమ్మాయిలు నలుగురిని ఇంజినీర్లయిన ఎం.శ్రీనివాసరెడ్డి, ఎల్.వి.ఎస్.రెడ్డి, ఎస్.శ్రీనివాసులురెడ్డి, జి.నాగయ్యలకు ఇచ్చి వివాహం చేశారు. కుమారుడైన మునుకూరు రవికుమార్‌రెడ్డి గ్రాడ్యుయేట్. విఆర్‌సిలో బిఏ చదివిన ఆయన 1982 నుంచి ముసునూరు వారిపాళెం సర్పంచ్‌గా 30 సంవత్సరాలు ఏకగ్రీవంగా పనిచేశారు. ప్రాథమిక సహకార సంఘానికి మూడు పర్యాయాలు అధ్యక్షునిగా వున్నారు. ముత్తుకూరు జడ్పీటీసి సభ్యునిగా, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా, తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శిగా పనిచేశారు. జిల్లా కార్యవర్గ సభ్యునిగా కూడా పనిచేసిన రవికుమార్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకైన పాత్ర నిర్వహించి బలమైన నాయకునిగా గుర్తింపు పొందారు. పెళ్లికూతురు శిల్ప ప్రతిష్టాత్మకమైన సంస్థ బిట్స్ పిలానీలో ఇంజినీరింగ్ చేసి డల్లాస్‌లో ఉద్యోగం చేస్తున్న నేటితరం యువతి. పెళ్లికుమారుడు రాకేష్ మద్రాస్ యూనివర్శిటీలో ఇంజినీరింగ్, అమెరికాలో ఎంబిఏ పూర్తిచేసి న్యూజర్సీలో పనిచేస్తున్న ఆధునిక యువకుడు. ఉన్నత విద్యావంతుడైన రాకేష్, శిల్పల వివాహం గూర్చి ఎంత చెప్పుకొన్నా తక్కువే. పెళ్లిరోజు, కళ్యాణ మండపం పరిసరాలన్నీ మిరుమిట్లు గొలిపే విద్యుద్దీపాలంకరణలు, కళ్యాణ వేదికను రకరకాల పూలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. పెళ్లికి హాజరైన అతిథులు, ఆహూతులందరికీ వివాహ వేడుకలు కనిపించేలా పెద్ద పెద్ద స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. రాజమండ్రికి చెందిన యాంకర్ స్వరూప పెళ్లి జరుగుతున్న తీరును తన వాక్చాతుర్యం మేళవించి చెప్పిన తీరు ఆకట్టుకొంది. అతిథులందరికీ షడ్రషోపేత భోజనాన్ని రుచి చూపించారు. వధూవరుల కుటుంబాలు రాజకీయ కుటుంబాలు కావడంతో విచ్చేసిన అతిథులతో కళ్యాణ మండపం పరిసర ప్రాంతాలన్నీ కిక్కిరిసి పోయాయి. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రులు ప్రసన్నకుమార్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, పరసా రత్నం, దుర్గాప్రసాద్, ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, వైటి నాయుడు, ఎమ్మీ రామచంద్రయ్య, ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, కలెక్టర్ రవిచంద్ర, ఎస్పీ లక్ష్మీరెడ్డి హాజరయ్యారు. చిత్తూరు జిల్లా నుంచి సినీనటి రోజా, బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, మంత్రి రెడ్డివారి చెంగారెడ్డి, ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మీ రామయ్య, ఎమ్మెల్యేలు గాంధీ, రమేష్, మనోహర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.









ఆకాశవీధిలో తారలెన్ని వున్నా... అందాల జాబిలి ఒక్కటే. ఏడాదిలో ఎన్ని రుతువులున్నా వేడుక చేసే వసంతం ఒక్కటేనన్నట్లుగా పదికాలాల పాటు గుర్తుండే విధంగా జరిగిన రాకేష్, శిల్ప కళ్యాణం కమనీయ ఘట్టమే. ఈ నూతన వధూవరుల జీవితం పండగ కావాలని మనసారా కోరుకొంటున్నాం.

నోరు పడిపోయిందా

మొదటి పేజీ కొరవ

ఐసీఐ బ్యాంకు, మొబైల్ టెలిఫోన్ కంపెనీల వంటి సంస్థలు నాలుగైదు వేల రూపాయల జీతంతో పిలిచి ఉద్యోగాలిస్తున్నాయి. హోంగార్డులు, పోలీస్ కానిస్టేబుళ్ల వంటి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రభుత్వం ప్రకటనలిస్తున్నా చేరేవారు కన్పించడం లేదు. మనుషులు దొరకక దాదాపు 1500 పోలీసు కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా పెట్టవలసి వస్తున్నాదని హోంమంత్రి ఇటీవల ప్రకటించారు. నీటిపారుదల రంగంలో ఇంజినీర్ల కొరత తీవ్రంగా వుంది. టెక్నిక్ చదివిన వాడెవడూ ప్రభుత్వ సర్వీస్‌లోకి వెళ్లడానికి ఇష్టపడడం లేదు. వైద్య రంగంలో కూడా ఈ సమస్య తీవ్రంగా వుంది. కొన్ని వేల డాక్టర్ల పోస్టులు భర్తీ చేయలేక పిహెచ్‌సిలను పాడు పెడుతున్నది ప్రభుత్వం. చివరకు అకౌంటెంట్ వంటి ఉద్యోగాలు చేసేవారు కూడా ప్రభుత్వం కంటే, ప్రయివేటు రంగానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. జీతాలు అధికం కావడం, పైకి ఎదిగే అవకాశాలు పుష్కలంగా కన్పించడమే అందుకు కారణం. ముప్పయ్ ఐదేళ్ల సర్వీస్ తర్వాత ఒక ఐఎఎస్ ఆఫీసర్ చీఫ్ సెక్రటరీగానో, ప్రిన్సిపల్ కార్యదర్శిగానో కేవలం 40వేల రూపాయల జీతంతో రిటైర్ అవుతున్నారు. కానీ వారి పిల్లలు కాలేజీ నుంచి బయటకు వచ్చీ రాగానే నెలకు లక్ష రెండు లక్షల రూపాయల జీతంతో కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగాలు సంపాదిస్తున్నారు.

ఈ పరిస్థితులలో 610 జీవో అమలు కోరడం కేవలం రాజకీయ దురుద్దేశం తప్ప వేరు కాదు. అది తెలిసి కూడా ముఖ్యమంత్రి హామీల మీద హామీలు ఇచ్చేశారు. జూన్ 30తేది లోపల దాన్ని అమలు చేసి తీరుతామని ఘనంగా ప్రకటించాడు. తెలంగాణ ఉద్యోగ సంఘాలు, టిఆర్ఎస్ వంటి పార్టీలు చేసే ఒత్తిడికి తట్టుకోలేక ఆయన నిర్ణయం తీసుకున్నారు. అయితే ఎన్నో ఏళ్ల నుంచి హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేసుకొంటూ, అక్కడే స్థిర పడి పోయిన ఆంధ్ర ప్రాంతం ఉద్యోగులను ఒక్కసారిగా ఊరు వదలి వెళ్లమంటే, వారి జీవితాలు ఎంత చిందర వందర అవుతాయో ఎవరూ ఆలోచించడం లేదు. పిల్లల చదువులు చెడిపోతాయి. భార్యా, భర్త ఇద్దరూ ఉద్యోగస్తులైన సందర్భాలలో కుటుంబాలు వేరు పడిపోతాయి. ఇక్కడ నుంచి తరలించి వీరిని ఏ జిల్లాలో, ఏ ఉద్యోగంలో నియమిస్తారో తెలియదు. పైగా అక్కడ చేయడానికి పని వుండదు. ప్రమోషన్ అవకాశాలు దెబ్బతిని పోతాయి. ఏ జిల్లాలో కూడా ఇన్ని వేల మందికి అవకాశం కల్పించడానికి ఖాళీలు లేవు. మరొక ప్రక్క ఒక్కసారిగా వేల మంది అనుభవం కల్గిన ఉద్యోగులను తరలించి వేస్తే, హైదరాబాద్‌లో పరిపాలన స్తంభించి పోతుంది. కొత్త వారితో ఆ ఖాళీలు నింపినా వారికి ప్రభుత్వ చట్టాలు, నియమాలు అర్థమై, పని నేర్చుకునే లోపల పరిపాలన గజ్జుపట్టి పోతుంది.

ఇన్ని సునిశితమైన అంశాలు ఇమిడి వున్న సమస్య విషయంలో ముఖ్యమంత్రి అంత తేలికగా నిర్ణయాలు తీసుకోవడం; మంత్రివర్గ ఉపసంఘాలు నియమించి, గడువు పెట్టి మరీ 610 జీవో అమలుకు ప్రయత్నించడం విచారకరమైన విషయం. చివరకొచ్చేసరికి అది సాధ్యమయ్యే పనికాదని ఆయనకు, ఆయన తాన అంటే తందానా అనే మంత్రులకు సమస్య అర్థమై, జీవో అమలు ఇవ్వట్లో సాధ్యం కాదని మెల్లగా ఒప్పుకొంటున్నారు, అది వేరే విషయం. రాజశేఖరరెడ్డే కాదు, ఆయన తాత కూడా దీన్ని అమలు చేయలేడు.

ఈ సందర్భంగా ఆంధ్ర ప్రాంతం నేతలు, ఉద్యోగ సంఘాలు ఎందుకు నోరు మెదపడం లేదన్నది ప్రశ్నించి తీరాలి. గాదె వెంకటరెడ్డి, హరిరామ జోగయ్య వంటి ఒకరిద్దరు సీనియర్ నేతలు తప్ప ఈ జీవో విషయంలో నోరు విప్పి మాట్లాడలేదు. తెలంగాణ వాదులు, ఉద్యోగ సంఘాల నేతలు ఎన్నిరకాలుగా నోరు పారేసుకొంటున్నా, జీవో అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నా, ఆంధ్ర ప్రాంత ఉద్యోగ సంఘాల నేతలు మాత్రం మౌనం వహించారు. వారి నోటికి పక్షవాతం వచ్చి పడిపోయిందేమో తెలియదు. ఒక ప్రాంతం వారు మూక బలంతో, అల్లరితో, ఆగంతో మరొక ప్రాంతం వారికి అన్యాయం చేయడానికి ప్రయత్నిస్తుంటే, ఆ ఒత్తిడికి ప్రభుత్వము, ముఖ్యమంత్రి లొంగిపోతుంటే, నష్టపోతున్న ప్రాంతం నాయకులు కనీసం ఇది తప్పు అని చెప్పడానికి కూడా సిద్ధపడక పోవడం సిగ్గు చేటు కాదా?

ప్రసన్న లేఖాస్త్రం

7వ పేజీ కొరవ

ధానం చెప్పాలన్నారు. సర్వశిక్ష అభియాన్ పథకంలో గత మూడేళ్లుగా విడుదలైన కోట్లాది రూపాయల నిధులు గతంలో ఈ శాఖకు మంత్రిణిగా పనిచేసిన మహిళామణి సోదరుడు దిగమింగితే ఎందుకు మిన్నకుండిపోయారన్నారు. ఐటిడిఏ ఈ మూడేళ్ల నుంచి విడుదలైన నిధులు ఎవరికి ఎక్కడ ఖర్చు చేశారో వివరాలు తెలపాలన్నారు. కొన్ని ఆధారాలతో ఉదహరిస్తూ ప్రసన్నకుమార్‌రెడ్డి కలెక్టర్‌ను వుద్దేశించి వ్రాసిన లేఖకు రవిచంద్ర గారు... ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే!

కోయిల

మొదటి పేజీ కొరవ

మండల స్థాయిలోని వారు గ్రామాలలో ఇదే తరహా శిక్షణా శిబిరాలు నిర్వహించాలట. ఎన్నికల నాటికి వూళ్లలో ప్రభుత్వ బాకా వూదడానికి వూరికి నలుగురైదుగురైనా తయారుకావాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమట. ఆయన సంకల్పం, కోరిక వీధైనా, తొందర పడి ముందే కూసిన కోయిల మాదిరి, రెండేళ్లకు ముందుగా ఎన్నికల వేడి రగిల్చడం రాజకీయంగా ఎంత మాత్రం మంచిది కాదని కాంగ్రెస్ నేతలు వాపోతున్నారు. దీని వల్ల ప్రతిపక్షాలు కూడా తమ ఉద్యమాలు, ఆందోళనలు మరింత ఉధృతం చేస్తాయని; రాజకీయ వాతావరణం ఉద్రిక్తం అవుతుందని; దాని వల్ల ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేక చర్చ ఇప్పటి నుంచే ప్రారంభం అవుతుందని; దాన్ని రెండేళ్ల పాటు నిలాయించడం అలివయ్యే పని కాదని అనుభవజ్ఞుల అభిప్రాయం. కానీ ముఖ్యమంత్రి మాత్రం అట్లా భావించడం లేదు. ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేస్తున్నప్పటికీ, వాటికి సరైన ప్రచారం లేక పోవడం వల్లనే ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేకత వుధ్భవిస్తున్నదని; ప్రతిపక్షాల ఆందోళనలకు దీటుగా ఇవ్వటి నుంచే ప్రభుత్వం చేసే అభివృద్ధిపై విస్తృత స్థాయిలో, ఉధృత రూపంలో ప్రచారం చేయడం రాజకీయంగా ఎంతో లాభదాయకమని ఆయన ఆలోచన. అయితే ఆయన చెప్పే మాటలు విని, ప్రజలలోకి వెళ్లే కార్యకర్తలు ఎవరు ఉన్నారన్నది ప్రశ్న. ముఖ్యమంత్రి ఉదారత్వం పుణ్యాన కోట్లకు కోట్లు దోచుకుని తింటున్న ఎమ్మెల్యేలే, గ్రామాలకు వెళ్లడానికి; ప్రజలతో కలవడానికి ఇష్టపడడం లేదు. ప్రజాపథం వంటి కార్యక్రమాలకు కూడా మొక్కుబడిగా తప్ప హాజరు కావడం లేదు. ఎమ్మెల్యేలలోనే అంత అశ్రద్ధ వున్నప్పుడు కార్యకర్తలకు శ్రద్ధ ఎక్కడ నుంచి వస్తుంది?

75లక్షల జీతం

మొదటి పేజీ కొరవ

సాయిప్రసాద్ ఉద్యోగానికి సెలవు పెట్టి రిలయన్స్ కంపెనీలో చేరాడు. ఆయనకు ఏడాదికి 75లక్షల రూపాయల జీతం, ఇల్లు, కారు వంటి సౌకర్యాలు ఇస్తున్నాదట ఆ కంపెనీ. ముప్పయ్యేళ్ల సర్వీసు మొత్తం కల్పినా, ఈ కంపెనీ ఏడాదికిచ్చే జీతంలో సగం కూడా రాదు. ఇది చూసిన చాలా మంది ఇతర ఐఎఎస్‌లు కూడా తమకూ అవకాశాలు దొరుకుతాయేమోనని వెతుకుతున్నారు.

క్రిమినల్ కేసులు

16వ పేజీ కొరవ

తనను లక్ష్య పెట్టడం లేదన్న కినుకుతో, వీరి మీద కేసులు దాఖలు చేయడానికి ఆయన సమ్మతి తెలిపారట. ఫ్యాక్టరీ కట్టేటప్పుడు నేల చదును చేసే ఖర్చు నుంచి, యంత్ర పరికరాల కొనుగోలు వరకు ప్రతి దశలోను ఖర్చును రెట్టింపుగా చూపి, పెట్టుబడి వ్యయాన్ని విపరీతంగా పెంచి, ప్రతినెలా 20 నుంచి 30 కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి అదనంగా గుంజుకొంటున్నారన్న నేరంపై కేనులు పెట్టబోతున్నాదట సిబిసిఐడి విభాగం. ఇన్నేళ్ల పాటు ఈ కంపెనీలకు చెల్లించిన అదనపు సొమ్ము మొత్తం రాబట్టడానికి ప్రయత్నించమని ఆదేశించారట ముఖ్యమంత్రి. విద్యుత్ రంగంలో ఈ వార్త ఇప్పుడు పెద్ద సంచలనంగా వుంది.

వాణిజ్య పన్నుల శాఖ

11వ పేజీ కొరవ

తయ్యే సరకులకు సంబంధించిన బిల్లులను పరిశీలించి ముద్రవేయడం ఇక్కడ సిబ్బంది పని. ప్రతి వే బిల్లుకు సంబంధించి సిబ్బంది అడగకుండానే లారీ డ్రైవర్లు నగదు ముట్టచెబుతారు.

తమిళనాడు రాష్ట్రం నుంచి



నెల్లూరులో శ్రీరాము ఆస్థికల్చే నూతన భవనాన్ని ప్రారంభస్తున్న ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి. ప్రక్కన ఆస్థికల్చే అధినేతలు.

జిల్లాకు బిల్లులు లేకుండా సరకులు తరలిస్తుంటారు. ఇటువంటి వాహనాలు ఇబ్బంది లేకుండా సులభంగా చెక్‌పోస్ట్‌ను దాటాలంటే ఇక్కడి సిబ్బందితో ముందుగా ఒప్పందం, కుదుర్చుకుంటారు. ఇక్కడ విధులు నిర్వహించే సిబ్బంది అవినీతి మూలంగా ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయల్లో గండి పడుతుంది. చెక్‌పోస్ట్‌లో వాణిజ్య పన్నుల శాఖ సిబ్బంది విధులకు వెళ్లాలంటే అసిస్టెంట్ కమిషనర్‌కు కొంత నగదు బహుమానంగా అందజేయాలి. లేకుంటే డ్యూటీ వేయరు. ఎవరు ఎక్కువ మోతాదులో నగదు బహుమానంగా అందజేస్తారో అటువంటి వారికే ముందుగా ప్రాధాన్యత ఇస్తారు. దీనిపై కూడా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో ఉద్యోగుల మధ్య తరచూ వివాదాలు జరుగుతుంటాయి. కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చే వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాన్ని వున్నతాధికారులు సంస్కరించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

గ్రామాల్లో సందడి

7వ పేజీ కొరవ

స్వామి దేవస్థానాన్ని అతికష్టం మీద పునర్నిర్మించడంతో సోమవారం ఇక్కడ భక్తుల సందడి ఎక్కువయ్యింది. ఈ ఆలయాల నిర్మాణానికి సహకారం అందించినవారు ఒక్కసారిగా అభివృద్ధిలోకి రావడంతో ఈ దేవస్థానాల అభివృద్ధికి పలువురు ముందుకొస్తున్నారు. వెలిగొండల్లోని శివగిరి రోడ్డు నిర్మాణానికి 47 లక్షలు మంజూరైనట్లు మహిళా శిశు సంక్షేమ మంత్రి రాజ్యలక్ష్మమ్మ చెప్పారు. మొత్తం మీద కొండ క్రింద గ్రామాల్లోని ఆలయాలకు రోడ్లు వేయించడం మూలంగా మహర్దశ పట్టింది.

సరికొత్త లైట్లు

8వ పేజీ కొరవ

మార్చుకోవచ్చు. మనసుకు నచ్చిన రంగుల్లో ఆకట్టుకొనే మోడల్స్‌ను చూస్తే చాలు కొనాలనిపిస్తున్నాయి. మార్కెట్‌లో లభ్యమయ్యే పైరకాల లైట్లన్నీ కూడా బంధువులు, మిత్రులకు గిఫ్ట్‌గా ఇచ్చేందుకు బాగా పనికొస్తాయి. ఈ లైట్లన్నీ కూడా 200 నుంచి 5000 రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.

చిత్రసమీక్ష

11వ పేజీ కొరవ

శీను రంగంలోకి దిగి జిన్నాతో వీరోచితంగా పోరాడి హీరో స్కాలర్‌షిప్‌తో పాటు తన ప్రేయసి మధుమతిని విలన్ కబంధ హస్తాల నుంచి విడిపించుకొంటాడు. శీను చేసిన సాహసానికి ప్రభుత్వం అతనికి ఇన్స్పెక్టర్‌గా ఉద్యోగమివ్వడంతో చిత్రం ముగుస్తుంది. మొత్తం మీద ఈ చిత్రంలో హీరో దుబాయ్‌కు పోకున్నా 'దుబాయ్ శీను'గా ప్రేక్షకులను అలరించడంలో చాలా అతిగా ప్రవర్తిస్తాడు. అతి సర్వత్ర వర్జయేత్ అనే విషయాన్ని హీరో రవితేజ, దర్శకుడు శీను ఫైట్ల తెలుసుకొంటే మంచిది.

ఉపాధిహామీ

5వ పేజీ కొరవ

కుని మొత్తం పనిలో ఎంతమేరకు పని జరిగిందో అంచనా వేసి వేతనం చెల్లించాలి. ఈ పథకం కింద సూచించిన గ్రామీణ వేతన రేట్లకు విస్తృత ప్రచారం కూడా కల్పించాలి. ఇంతేకాకుండా పని జరిగే ప్రదేశంలో అందరికీ కనిపించే విధంగా కూలీల వివరాలు, సమాచారం బుక్‌లెట్‌ల రూపంలో అందుబాటులో వుంచాలి. గ్రామ పంచాయతీల పరిధిలో జరిగే ఉపాధి హామీ పనుల ప్రగతిని తెలియజేస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సమాచార గోడను ఏర్పాటు చేయాలి. గోడకు ఒకవైపు కూలీ రేట్లు, రాజీలేని సూత్రాలు, గుర్తించిన పనుల జాబితా తదితర సమాచారం పొందుపరచి, రెండోవైపున కూలీల సంఖ్య, తీసుకువచ్చిన వస్తువులు, ఖర్చు వివరాలను రాయాలి.

ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసే కూలీలకు చెల్లించే నగదును సమీప బ్యాంకులోగాని, పోస్టాఫీసులో గాని ఖాతా ప్రారంభించి అందులో జమ చేయాలి. బ్యాంకు, పోస్టాఫీసు లేని గ్రామాల్లో మాత్రం నేరుగా నగదు చెల్లించవచ్చు. అధికారులు కూడా బ్యాంకు, పోస్టాఫీసులు అందుబాటులో వున్నప్పటికీ కూలీలకు నగదు చెల్లిస్తున్నారు. కేవలం టిపి గూడూరు, ముత్తుకూరు మండలాల్లోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా కూడా ఈ పథకానికి అధికార యంత్రాంగం తూట్లు పొడుస్తుంది. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 75 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం నిధులు సమకూర్చుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వుద్దేశాలు ప్రజలకు మేలు చేకూర్చేవి అయినా, అమలు చేసే బాధ్యతలు తీసుకున్న అధికారులు మాత్రం అవగాహనారాహిత్యంతో ముందుకు సాగలేక పోతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఈ పథకం లక్ష్యం, ముఖ్య వుద్దేశాలు దెబ్బతినకుండా అధికారులు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం వుంది.

జమీన్‌రైతు
పాగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190
సంవత్సర చందా
స్వదేశంలో రూ.200లు
విదేశాలకు రూ.1000లు

కోడికూర తినేట్లు లేదు!






ప్రజలు ఎక్కువగా కోడిగుడ్లను మాంసాహారంగా తీసుకుంటారు. మూడు నెలలుగా కోడిమాంసం, గుడ్డు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఫలితంగా కోడిమాంసం కొనాలంటేనే భయపడుతున్నారు.

గతవారంలో బ్రాయిలర్ కోడి మాంసం కిలో 54-60 రూపాయల మధ్యలో వుండేది. స్కిన్‌లెస్ 70 రూపాయలు. కోడి గుడ్డు 1.75 పైసలుగా ధర పలికేది. ఎప్పుడూ లేనట్లుగా ఎండాకాలంలోనూ బాయిలర్ కోడి మాంసం 74 రూపాయలు స్కిన్‌లెస్ 95 రూపాయలు, కోడిగుడ్డు 2.50 పైసల రికార్డు ధరకు చేరుకొన్నాయి. పొట్టేలు మాంసం కిలో 220 రూపాయలకు చేరడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలెవరూ ఈ దుకాణాల వైపు కన్నెత్తి చూడడం లేదు. మాంసాహార ఉత్పత్తుల ధరలు ఒక్కసారిగా పెరిగి పోవడంతో కొనేవారు రాక దుకాణాల్లో వ్యాపారం తగ్గింది. ప్రస్తుతం పెరిగిన మాంసాహార ధరల కారణంగా బాగా తినేవారిలోనూ తినాలన్న ఆశ సన్నగిల్లిపోయింది. రోజువారీ కూలీ పనులు చేసుకొనేవారు అధికంగా కోడిగుడ్డును వాడుతుంటారు. వీటి ధరలు ఆకాశాన్నంటడంతో కొనేవారు పలచబడడంతో వీటి విక్రయాలు కూడా బాగా తగ్గాయి. రేట్లు పెరిగినా కోడి మాంసం, పొట్టేలు మాంసం, నాణ్యత కలిగింది నెల్లూరు మార్కెట్‌లో దొరకడం లేదు. ప్రధానంగా మాంసం, చేపలు దొరికే డైకస్ రోడ్డు మార్కెట్‌లో కూడా నాసిరకం మాంసం అమ్ముతున్నారు. గతంలో మునిసిపల్ ఆరోగ్య శాఖాధికారులు ఇక్కడ కోసే ప్రతి జీవానికి సీల్ వేసే వారు. ఇప్పుడీ విషయాన్నే పట్టించు కోవడం లేదు. దీనిమూలంగా రోగాలు, రొష్టులతో బాధపడే జీవాలను కసాయిలు కోస్తున్నారు. వీటిని కొని తిన్న జనం కొత్త కొత్త రోగాలతో బాధపడాల్సి వస్తుంది. ఈ మార్కెట్‌లో అశుభ్రత మూలంగా కూడా లేనిపోని రోగాలొస్తున్నాయి. ఇంత జరుగుతున్నా మార్కెట్‌ను తనిఖీ చేసి సీకరించే పనులు నత్తనడకన సాగుతున్నాయి.


కోడిమాంసం ధరలు పెరిగినందున చేపలు కొనుగోలు చేసేందుకు మాంసాహార ప్రియులు ఆసక్తి కనబరుస్తున్నారు. వేసవి కాలంలో అన్ని ప్రాంతాలలోని చెరువుల్లో చేపలు పట్టడం జరుగుతుంది. సోమశిల ప్రాజెక్టు, కనిగిరి రిజర్వాయర్, సర్వేపల్లి రిజర్వాయర్‌ల నుంచి చేపలు తెచ్చి నెల్లూరు నగరంలో విక్రయిస్తుంటారు. గండి, బొచ్చి చేపలు కిలో 50-55 రూపాయల మధ్య విక్రయిస్తున్నారు. కోడి మాంసం కిలో కొనడం కన్నా 55 రూపాయలకే కిలో చేపలు కొనడం ఉత్తమమన్న అభిప్రాయంతో మార్కెట్‌కు వెళ్తుండేసరికి వాటి ధరలు పెరిగిపోయాయి. ఆదివారం కిలో 60 రూపాయలు నిలబెట్టి అమ్ముతుంటే కొరమేను 200 రూపాయలకు ఒక్క పైసా కూడా తగ్గడం లేదు.

మటన్, చికెన్, కోడిగుడ్ల రేట్లు గత మూడు నెలలుగా కొండెక్కి కూర్చొన్నాయి. వీటిని కొని తినలేని వారు చేపల వైపు దృష్టి సారించగా వాటి రేట్లు పెరిగిపోయాయి. కడుపారా కోరుకొన్న కూరతో తిండి తినలేని రోజులొచ్చాయి.

రొయ్యలు కూడా మాంసంతో పోటీపడి ధర పలుకుతున్నాయి. దీంతో గతంలో కిలోలు కొనుగోలు చేసే వారు అర కిలో, పావు కిలోతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. ధరలు విపరీతంగా పెరగడంతో కోరుకున్న కూరతో తిండి తినలేని రోజులొచ్చాయి. కలికాల మహత్మ్యం అంటే ఇదే కాబోలు!



రిక్షాలు... కనుమరుగు!



రిక్షా.. రెండక్షరాల పేరుగల మూడు చక్రాల ఈ వాహనం గురించి తెలియని వారంటూ వుండరు. ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే 'ఏయ్ రిక్షా' అని కేకేస్తే చాలు పరుగెత్తుకుంటూ మన ముందుకొచ్చి రిక్షా సిద్ధంగా వుండేది. ఎండనక, వాననక, పగలు రాత్రి అని తేడా లేకుండా తన స్వేదాన్ని రక్తంగా మార్చి రిక్షా ఎక్కిన వారిని గమ్యస్థానానికి చేర్చేవాడు రిక్షావాలా. కొందరు ఒరేయ్ రిక్షా.. అని పిలిచినా ఆ పిలుపును అభిమానంతో పిలిచేదిగా భావించి 'అమ్మా.. అయ్యా' అని గౌరవభావంతో మెలిగే వాడు రిక్షావాలా. ఏ మూల నుంచి ఏ మూలకైనా ఇక్కడ, అక్కడ అనే తేడా లేకుండా ఎక్కడి నుంచి ఎక్కడికైనా మూడు చక్రాల రిక్షాలోనే ప్రయాణీకులను వారు దిగాల్సిన చోటుకి చేరవేస్తూ వారిచ్చే సొమ్ముతోనే జీవనం సాగించే వాడు రిక్షావాలా. దశాబ్దాలుగా ప్రజల జీవితంతో మమేకమై అందుబాటులో వుంటూ రాకపోకలు సాగించేందుకు అనువుగా వుండేది రిక్షా జిల్లా వ్యాప్తంగా వేల కుటుంబాలు రిక్షా తొక్కడాన్ని వృత్తిగా చేసుకొని తమ కుటుంబాలను పోషించుకొంటూ వుండేవారు. వేలాది రిక్షాలు సవ్వడి చేస్తూ పట్టణాల్లో తిరుగుతుండేవి. ఇదంతా గతం. రిక్షాల శబ్దాలు, బెల్ గలగలలు, రిక్షావాలాల పిలుపులు ఇవన్నీ ఇప్పుడు ఎంత వెతికినా కనిపించడం లేదు.

నెల్లూరు నగరంలో రిక్షా కనపడని సందు, గొందులుండేవి కావు. వేలాదిగా రిక్షాలుండిన నగరంలో ఇప్పుడు 200 మంది రిక్షావాలాలే కనిపిస్తున్నారు. కొన్నాళ్లకు వీరూ అదృశ్యమైనా ఆశ్చర్యపోనక్కర్లేదు.

ఆటోమొబైల్ రంగంలో విప్లవాత్మక మార్పులు రావడం మూడు చక్రాల రిక్షా స్థానంలో మూడు చక్రాలు కలిగి పెట్రోలు, డీజిల్‌తో నడిచే ఆటోలు రావడంతో ఆటోల తాకిడికి క్రమక్రమంగా రిక్షాలు, రిక్షాలు తొక్కేవారు తగ్గిపోయారు. చివరకు రిక్షావాలాలు, రిక్షాలు ఒక స్మృతి చిహ్నంగా చెప్పుకొనే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు కాగడా పెట్టి వెతికినా రిక్షాలు కనిపించడం లేదు. నెల్లూరు చిన్నబజారు, కోటమిట్ట, మూలాపేట, బాలాజీనగర్, ఎసినగర్ ప్రాంతాల్లో ఒకటి అరా అక్కడక్కడా కనిపించినా రిక్షా ఎక్కేవారు లేరు. అందరూ ఆటోలు ఎక్కేందుకు అలవాటు పడడంతో పాటు, రిక్షా ఎక్కాలంటే నామోషీలా భావిస్తుండడంతో రిక్షానే నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. బాడుగలు లేక, కుటుంబాన్ని పోషించలేక వీరు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా వున్నాయి. ఇతరత్రా పనులు చేసుకోలేక రిక్షాను నమ్ముకొనే జీవనం సాగిస్తున్నారు. నగరంలో గతంలో 1500 రిక్షాలకు పైగా తిరిగేవి. ప్రస్తుతం 200 రిక్షాలు మాత్రమే తిరుగుతున్నట్లు అంచనా. మరో ఏడాది గడిస్తే రిక్షాలు అదృశ్యమైనా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇప్పటికే జీవనం గడవక ఇక్కట్లు పడుతున్న రిక్షావాలాలను ఆదుకొనేందుకు ప్రభుత్వం తగిన సహాయం అందించాలని రిక్షావాలాలు అభ్యర్థిస్తున్నారు.

జీవనం కష్టంగా వుంది



అయ్యా నేను, మా నాయన అందరం రిక్షాను నమ్ముకొని, దాన్ని తొక్కే కుటుంబాన్ని పోషించుకొనేవాళ్లం. బేడ ఇచ్చే రోజుల నుంచి రిక్షా వేస్తున్నా కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఆటోలు రావడంతోనే మా బతుకులు చితికిపోయాయి. ఎంత దూరమైనా, ప్రయాణీకులు కోరిన చోటుకు రిక్షాలో ఎక్కించుకొని జాగ్రత్తగా దిగాల్సిన చోటుకు చేర్చించే వాళ్లం. ఆదాయం బాగుండేది. ఆటోలు వచ్చినప్పటి నుంచి మాకు కుటుంబ పోషణ కష్టతరమైంది. రిక్షాలను పిలిచేవారు లేరు. ఐదు రూపాయలకు ఆటోలు రావడంతో బేరాలు లేక రోజుకు యాభై రూపాయలు సంపాదించాలంటేనే కనా కష్టంగా వుంది. అధికారులు దయ తలచి మాకు బతుకుతెరువు చూపించాలి.

– బూదూరు రమణయ్య, రిక్షావాలా.

Registered : RN 1156 / 57

No. PLG / NL / 9 - 8 / 06

ల్యాంకో, జివికెలపై క్రిమినల్ కేసులు?

రాష్ట్రంలో ప్రయివేటు రంగంలో మొట్ట మొదటగా విద్యుత్ కర్మాగారాలు నెలకొల్పిన జివికె, ల్యాంకో కంపెనీల మీద క్రిమినల్ కేసులు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. జివికె కంపెనీ జేగురుపాడులోను, ల్యాంకో కంపెనీ కొండపల్లిలోను రెండు విద్యుత్ కర్మాగారాలు స్థాపించాయి. చంద్ర బాబు హయాంలోనే వీటితో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు ఒప్పం దం చేసుకున్నది. ఇన్నేళ్లుగా వారు విద్యుత్ సరఫరా సైతం చేస్తున్నారు. వీరి నుంచి కొనుగోలు చేసే విద్యుత్ యూనిట్ రేటు నిర్ణయించేటప్పుడు, ఆయా ప్రాజెక్టుల స్థిర వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ప్రాజెక్టు కట్టడానికి అయ్యే మొత్తం పెట్టుబడి ఎంతో లెక్కకట్టి, దాన్ని తిరిగి రాబట్టుకోవడానికి కొంత ధర, ఉత్పత్తి చేయడానికయ్యే ఖర్చుకు కొంత ధర అంచనా వేసి, రేటు నిర్ణయించారు. అయితే ఈ రెండు ప్రాజెక్టుల యాజ మాన్యాలు తమ పెట్టుబడి వ్యయాన్ని విపరీతంగా పెంచి చూపించాయన్న ఆరోపణ ఆనాడే విన్పించింది. అయితే అప్పట్లో చంద్రబాబు ఆ ఆరోపణకు పెద్ద విలువ ఇవ్వలేదు. రాజశేఖరరెడ్డి

విద్యుత్ కర్మాగారాలు నెలకొల్పిన ఈ రెండు గ్రూపులు ఫ్యాక్టరీ కట్టేటప్పుడు నేల చదును చేసే ఖర్చు నుంచి, యంత్ర పరికరాల కొనుగోలు వరకు ప్రతి దశలోనూ ఖర్చు రెట్టింపుగా చూపి పెట్టుబడి వ్యయాన్ని విపరీతంగా పెంచి, ప్రతి నెలా 20 నుంచి 30కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి గుంజుకొన్నాయని విచారణలో తేలింది.


ముఖ్యమంత్రి కాగానే, చంద్రబాబు చేసిన విద్యుత్ కొనుగోలు ఒప్పందా లను సమీక్షించి, రేటు తగ్గించబోతు న్నామని ప్రకటించాడు. ఆర్థిక మంత్రి రోశయ్య నేతృత్వంలో ఇందుకోసం ఒక కమిటీ వేసి, యాజమాన్యాలతో చర్చ జరిపారు. అయితే ఈ రెండు కంపె నీలు తమ రేటు తగ్గించుకోవడానికి ఎంతమాత్రం అంగీకరించలేదు. దానితో కోపగించుకున్న ముఖ్యమంత్రి, వారిని లొంగదీయడం కోసం, విద్యుత్ ఒప్పం దాలపై వచ్చిన ఆరోపణల విచారణకు సిబిసిఐడి దర్యాప్తుకు ఆదేశించారు. ఆ విభాగం అధికారులు, దీనిపై సమ గ్రంగా విచారణ జరిపి, రెండు దశలలో రెండు నివేదికలు ఇచ్చారు. వాటిలో విద్యుత్ రంగంలో బాంబు పేలుళ్ల వంటి సంచలనం సృష్టించగల నిజాలు వెలికి వచ్చాయని సీనియర్ అధికా రులు చెప్తూ వుండేవారు. కానీ ఏ కారణం వల్లనో ముఖ్యమంత్రి వైఎస్ ఆ నివేదికలను ఇంతకాలం తొక్కి పెట్టే శారు. తదుపరి చర్యలకు కానీ, నివేదిక లను బహిర్గతం చేయడానికి కానీ అనుమతి ఇవ్వలేదు. అయితే ఇప్పుడు ఆయన మనసు మారిందని వినికిడి. ఈ రెండు కంపెనీల యజమానులు

కొరవ 14వ పేజీలో





సిపిఎం కార్యకర్తలపై పోలీసుల అమానుష లాఠీ ఛార్జిని నిరసిస్తూ 20తేది జరిగిన నెల్లూరు నగర బంద్‌లో రైల్ రోకో, స్కూటర్ ర్యాలీ చేస్తున్న సిపిఎం, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు.



నూతన ప్రారంభోత్సవ ఆహ్వానం

AIMS

ఫోన్: 0861 - 2326233
6521699

అనసూయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్

వెంకటరమణ హోటల్ ప్రక్కవీధి, పాగతోట, నెల్లూరు-1.

తేది: 28.06.2007 గురువారం ఉ॥ గం॥ 11.30 నుండి గం॥ 12.00లలోగా

హాస్పిటల్ ప్రారంభకులు :



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారు
స్త్రీ, శిశు సంక్షేమ శాఖామాత్యులు

ఓపి బ్లాక్ ప్రారంభకులు



శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారు
సమాచార మరియు పురపాలనాశాఖామాత్యులు

ఇంటెన్సివ్ కేర్ ప్రారంభకులు



శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారు
శాసనసభ్యులు, నెల్లూరు

నర్శికల్ ICU&OTకాంప్లెక్స్ ప్రారంభకులు



డాక్టర్ బెట్టి శేషారెడ్డి గారు
సూపరింటెండెంట్
రామచంద్రారెడ్డి హాస్పిటల్, నెల్లూరు

మా నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవానికి అందరికీ ఇదే మా హృదయ పూర్వక ఆహ్వానం.



డాక్టర్ పి.రజని.
M.B.B.S.,



డాక్టర్ పి.మురళీశంకర్‌రెడ్డి.
M.D.,D.M. (Cardio)

ప్రత్యేకతలు:
- ఆధునిక ఇంటెన్సివ్ కేర్ యూనిట్
- సోనోస్ 7500 - 3డి ఎకో మిషన్ (U.S.A)
- సెంట్రల్ మానిటర్ సిస్టమ్ • సర్వో వెంటిలేటర్స్ 300 (U.S.A)
- ఆటోమాటిక్ డీఫిబ్రిలేటర్ • బ్లడ్ గ్యాస్ అనలైజర్
- సి-ఆర్మ్ • ట్రెడ్‌మిల్ టెస్ట్ మిషన్ • మొబైల్ ఎక్స్‌రే
- అల్ట్రా సౌండ్ & హోల్టర్ మానిటరింగ్
- 55 పడకల సదుపాయం

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.